





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 24, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు






వివరాలు 2 లో..







# మేడారం జాతర... మహాద్భుతం

-ముక్కోటి భక్తులకు వరాలిచ్చిన వనదేవతలు
-తనివి తీరా మొక్కులు చెల్లించుకున్న కోట్లాదిమంది భక్తులు
-భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు
-గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క, సారలమ్మ గోవిందరాజు, పగిడిద్దరాజు
వన దేవతలను దర్శించుకున్న కోటి మందికి పైగా భక్తులు
తల్లి ఆగమనం కోసం రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం
సమ్మక్క పాదాలు తాకిన పుణ్యజలాలు
-విశ్రాంతి దశలో మేడారం కన్నెపెల్లి పూజారులు
-మొక్కులిచ్చి గమ్యస్థానాలకు భక్తులు తిరుగు ప్రయాణం
-నేడే వన దేవతలు వన ప్రవేశం

సమ్మక్క సన్నిధిలో ప్రముఖులు
వన దేవతల సన్నిధిలో ముఖ్యమంత్రి
మొక్కులు చెల్లించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి
ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రముఖుల రాక
ఆహ్వానం పలికిన మంత్రులు
సీతక్క, సుధీర్‌బాబు, సురేఖ
సీఎం వెంట మంత్రి పొంగులేటి
బంగారం మొక్కు సమర్పించుకున్న గవర్నర్, ముఖ్యమంత్రి

**మేడారం, ప్రభాతవార్త :**

తెలంగాణ కుంభమేళాగా పేరు గాంచిన మేడారం జాతర మహా ద్భుతంగా సాగుతోంది. గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులను ముక్కోటి భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. తల్లి ఆగ మనం కోసం రెండున్నర కిలో మీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం పలికారు. శుక్రవారం వన దేవతలను సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళసై, కేంద్ర మంత్రి అర్జున్ ముండా, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ప్రముఖులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

వెళ్లొస్తాం అమ్మ .. దీవించవమ్మ అని లక్షలాది మంది భక్తులు దేవతలకు మొక్కులు సమర్పించారు. ఈ నెల 21 నుండి ప్రారంభమైన మహాజాతరకు తల్లుల రాక కోసం

బెల్లం పాకం పోసి పొర్లు దండాలతో స్వాగతం

# మేడారం జాతరకు... వీవీఐల తాకిడి

2 లో..

- తల్లులను దర్శించుకొని పునీతులైన సీఎం, గవర్నర్ తమిళసై, కేంద్రమంత్రులు
- 15 కిలో మీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్, ఇబ్బందిపడ్డ ప్రజలు
- నేడు సాయంత్రం జనం నుండి వనంలోకి తల్లులు
- అధికారుల తీరుపట్ల జర్నలిస్టుల నిరసన

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

మహాకుంబమేళగా పిలువబడుతున్న మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకోవడానికి వీవీఐపీల, వీఐపీల తాకిడితో సాధారణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఉన్నతాధికారులు భద్రత చర్యలు తీసుకున్నప్పటికి సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళసై, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు తల్లుల దర్శనానికి రావడంతో పస్రా, తాడ్వాయి, మేడారం వరకు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళసై జాతరను సందర్శించిన వేళ సాదారణ భక్తులను వీఐపీల లైన్లను నిలిపివేయడంతో రెండు గంటల సేపు ఎక్కడకక్కడే లైన్లలో నిలుచున్న భక్తులు పలు అవస్థలు పడ్డారు. నేడు ఒకే రోజు తల్లుల దర్శనం ఉండటంతో రాష్ట్ర నలు మూలల నుండే కాకుండా







# మేడారం జాతర, మహాద్భుతం

మొదటి పేజీ తరువాయి :



భక్తులు ఎదురుచూశారు. బుధ, గురు రోజుల్లో దేవతలు గమ్యస్థానాల నుండి గద్దెలకు చేరుకున్నారు. మేడారంలో సమ్మక్క పూజారులు, కన్నెపెల్లిలో సారలమ్మ పూజారులు కొలువు దీరిన ప్రదేశాల నుండి డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు చేసి గద్దెలపై ప్రతిష్ట చేశారు. ఈ క్రమంలో కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలకు వరాలిచ్చి దీవెనలు అందించారు. ఎంతో ఆతృతగా ఎదురుచూసిన దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకున్నారు. బస్సుల్లో తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి కాలినడకన జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెలపై మొక్కుల రూపంలో అనుకున్నది సమర్పించారు. బంగారు ఆభరణాలు, నగలు పొరుగు దేశాలకు చెందిన కరెన్సీ నోట్లను పర్యాటకులు హుండీలలో వేశారు.

**-జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు**

జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు చేశారు. భక్తులు స్నానాలు చేసేందుకు లక్నవరం నీటిని రెండు రోజులకు ముందు గాను జంపన్నవాగులోకి వదిలారు. మంత్రులు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, తాడ్వాయి తహసిల్దార్ తోట రవీందర్ నీటిని విడుదల చేశారు. ఇదిలా ఉండగా నీటి పారుదల శాఖ అధికారులు భక్తులు స్నానాల కోసం దారి పొడుగునా రెండు వైపులా నల్లాలను ఏర్పాటు చేశారు. నల్లాల కింద భక్తులు పుణ్యస్నానాలు చేసి పులకరించిపోయారు. హైమాస్ లైట్ల వెలుతూరులో భక్తులు స్నానాలు చేస్తుండగా ఆకాశంలో నక్షత్రాలు మిలమిల





మెరిసిన చందంగా వెలుతూరు వెరజిమ్మింది. దేవతల లోకంలో దేవతలు అవతరించిన చందంగా భక్తుల స్నానాలు సాగాయి.

**-విశ్రాంతి దశలో మేడారం, కన్నెపెల్లి పూజారులు**

రెండు రోజుల పాటు పూజార్ల కొలువులో ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి నుండి గద్దెలకు, గద్దెల స్వస్థలానికి తిరుగు ప్రయాణం చేసిన పూజార్లంతా అలసి పోయారు. బుధ, గురు రెండు రోజుల పాటు దేవతల కొలువులో ఉన్నందున శుక్రవారం రోజంతా విశ్రాంతి తీసుకుంటున్నారు. మూడవ రోజు అయిన శనివారం రోజు మళ్ళీ పూజారులు దేవతల కొలువుకు చేరుకుంటారు. మేడారం, కన్నెపెల్లి గ్రామాలలో పూజార్లతో పాటు పూజార్ల ఇండ్ల నుండి మహిళలు సైతం ఉపవాస దీక్షలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సిద్దబోయిన మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన స్వామి, సిద్దబోయిన వెంకటేష్, సిద్దబోయిన సుధాకర్, బోజారావు, జనార్దన్, ఆలయ ప్రధాన అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

**-నేడే సమ్మక్క సారలమ్మ దేవతలు వనప్రవేశం**

గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నతో పాటు నలుగురిని శనివారం సాయంత్రం గద్దెలపై నుండి పూజారులు గమ్యస్థానాలకు చేరుస్తారు. డోలు వాయిద్యాలతో పోలీసు బందోబస్తు నడుమ 7.30 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటారు. దీంతో వన ప్రవేశ కార్యక్రమం ముగుస్తుంది.

**వనదేవతలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక హెలికాఫ్టర్ ద్వారా మేడారం చేరుకున్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల సుధీర్‌బాబు మంత్రి కొండా సురేఖతో పాటు అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వనదేవతలను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని మొక్కుగా సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మేడారంలో జరుగుతున్న కుంభమేళాకు వచ్చి వనదేవత లను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రితో పాటు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

**సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి**

తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా శుక్రవారం మేడారం మహాజాతరలో పాల్గొన్నారు. గవర్నర్ వనదేవతలను సందర్శించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడారం మహాజాతరలో గవర్నర్ హోదాలో మూడో సారి పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. గిరిజన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా జరిగే జాతర సందర్భంగా దేశంలో గిరిజను లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్‌కు రాష్ట్ర మంత్రులు, అధికారులు స్వాగతం పలికారు.

## జాతరలో ఒకే రోజు
# 30 మంది అస్వస్థత

### 3వేలకు పైగా వాంతులు, విరేచనలు
### క్యూలైన్లలో ఊపిరాడక భక్తుల ఇబ్బందులు
### మేడారంలో భక్తుల ఇబ్బందులు

**వరంగల్, ప్రభాతవార్త :**

మేడారం జాతరలో భక్తులకు అవస్థలు తప్పడం లేదు. శుక్రవారం సమక్క, సారలమ్మలు వనం నుంచి జనంలోకి గద్దెలపై కొలువుదీరడంతో భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు ఎగబడ్డారు. జాతర పరిసరాలు జనంతో నిండిపోయారు. గద్దెల వద్ద తల్లుల దర్శనానికి బారులు తీరడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లలో నిలిచిన చాలమంది భక్తులు ఊపిరాడక పడిపోయారు. ఒక వైపు ఎండ వేడిమి.. మరోవైపు గంటల తరబడి క్యూలో నిలబడటం, తలపై బంగారం బరువు, తోపులాట తదితర కారణాలతో చాలమంది నీరసించి పడిపోయారు. గురువారం ఒక్క రోజు 30 మంది వరకు వృద్దులు, మహిళలు, పురుషులు, పిల్లలు పడిపోగా వారిని స్థానిక ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అలాగే ఎక్కువగా వాంతులు, విరేచనాలు, వడదెబ్బతో చాల మంది ఆస్పత్రిలో చేరుతున్నారు. గురువారం ఒక్కరోజునే మూడు వేలకు పైగా భక్తులు వాంతులు, విరేచనాలతో చికిత్స పొందారని డాక్టర్లు తెలిపారు. మూర్ఛవ్యాధితో 53 మంది, గాయాలతో 3000 మంది, జ్వరాలతో970 మంది, తేలుకాటుతో 53, కోతికాటుతో 28 మంది చికిత్స పొందారని చెప్పారు.

## సమ్మక్క సారలమ్మను
# దర్శించుకున్న డీసీపీ

**చిల్పూర్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలోని శ్రీసమ్మక్క సారలమ్మ అమ్మవార్లను శుక్రవారం జనగామ డీసీపీ పి.సీతారాం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాంతోపాటు సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐలు వినయ్‌కుమార్ రఘుపతి, శ్వేత ఇతర పోలీసు సిబ్బంది అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం డీసీపీ సీతారాం జాతరలో బందోబస్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# మేడారం జాతరకు వీవీఐపీల తాకిడి

మొదటి పేజీ తరువాయి :

రాష్ట్ర నలు మూలల నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రాల నుండి భక్తులు తండోపతండాలుగా రావడంతో కిలో మీటర్ల మేరా మేడారం సరిహద్దులంతా జనసంద్రంగా మారింది. తల్లులను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళసై, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, తమ జన్మపునీతమైందని పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. కుంభమేళ మహాజాతర నేడు చివరి గట్టం కావడంతో ఎక్కడ చూసినా భక్తుల కోలాహలమే. నేడు సాయంత్రం వీరవనితలైన సమ్మక్క, సారలక్కలతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజులు ఎవరి గమ్యస్థానాలకు వారు జనం నుండి వనంలోకి పోతుండటంతో నేడు ఇసుకపోస్తే రాలనంత జనం తల్లుల దర్శనార్ధం క్యూలైన్లలో వేచి వున్నారు. సీఎం రాక సందర్భంగా పోలీసులు, అధికారులు, జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పోలీస్ అధికారుల తీరుపై జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఓరుగల్లు ఉమ్మడి జిల్లా నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు ములుగు పస్రా, తాడ్వాయి, మేడారం









జాతర వరకు సుమారు 15 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. 4, 5గంటల పాటు ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీస్ అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.



# వాజేడులో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

## -ఎలవుపై వెళ్తున్న సిఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

వాజేడు,ఫిబ్రవరి23, ప్రభాతవార్త:

ములుగు జిల్లా వాజేడు మండలం పాయబాట్ల వద్ద ఆగి ఉన్న లారీని ఏపీ23యు8010 అనే తూఫాన్ వాహనం ఢీకొట్టింది. అతి వేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వాజేడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌ఘఢ్ నుండి వెంకటాపురం వైపు వెళ్తున్న తుఫాన్ వాహనం రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉంచిన లారీని వేగంగా ఢీకొట్టడంతో తుఫాన్‌లో ఉన్న సీఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.పెరుమాళ్(50)తోపాటు ఛత్తీస్‌ఘఢ్‌కి చెందిన సురేష్(15)లు అక్కడికక్కడే మరణించారు. తుఫాన్ డ్రైవర్ వెంకటేష్‌కి గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

-సీఆర్‌పిఎఫ్ క్యాంపులో విషాదఛాయలు

మండల పరిధిలోని పేరూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సీఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ అకాల మృతి చెందటంతో క్యాంపులో విషాదఛాయలు అలుముకున్నాయి. సెలవుపై ఇంటికి బయలు దేరి అనంతలోకాలు వెళ్ళటంతో వారు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతసేపు తమతో విధులు నిర్వహించి భార్యకు అనారోగ్యంగా ఉందని స్వరాష్ట్రం పుదుచ్చేరి బయలు దేరిన పెరుమాళ్ చనిపోవడంతో సీఆర్‌పిఎఫ్‌తో పాటు పేరూరు, వాజేడు పోలీసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.



# దొంగలముఠా గుట్టురట్టు ..!

## -తాడ్వాయిలో పిల్లల దొంగల కలకలం

## -మహిళా దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

## -ఆరోగ్య కేంద్రం వెనుక వైపున ఈ దుర్ఘటన

## -చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న గ్రామస్తులు

## -తప్పించుకున్న మరో ఇద్దరు మహిళా దొంగలు

తాడ్వాయి, ప్రభాతవార్త :


ఊరంతా మేడారం జాతరకు వెళ్ళాలని హడావుడిలో ఉన్నారు. ఇదే సమయాన్ని అదునుగా చేసుకుని గుర్తు తెలియని ముగ్గురు మహిళలు తాడ్వాయి ఎస్సీ కాలనీకు కలకలం సృష్టించారు. ఈ ఎస్సీ కాలనీలో పిల్లలు బాగా ఉన్నారని పసిగట్టిన ఆ ముగ్గురు మహిళలు కాలనీకు చేరుకున్నారు. కాలనీ వాసులు వీళ్ళపై కన్నేశారు. మూడు రోజులుగా ఈ కాలనీలో మకాం వేసి తిరుగుతుండడంపై అనుమానం వచ్చింది. కొందరు యువకులు వీళ్ళను వెంబడించారు. ఈ విషయాన్ని కనిపెట్టిన ఆ మహిళల్లో మరొక ఇద్దరు గురువారం ఉడాయించారు. ఒకరిని పట్టుకుని నిలదీశారు. ఎట్టకేలకు వాళ్ళు వచ్చిన విషయాన్ని గ్రామస్తుల ఎదుట వెల్లడించారు. ఆమెను చేతులు, కాళ్ళను కట్టి దేహశుద్ధి చేశారు. పిల్లలను ఎత్తుకెళ్ళడానికి ఆ ముగ్గురు వచ్చామని, మిగతా ఇద్దరు మిమ్మల్ని గమనించి తప్పించుకుపోయారని తెలిపారు. ఈ కాలనీకు మహిళలు, యువకులు కలిసి శుక్రవారం ఉదయం ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలిపారు. ఈ సంఘటన దావనంలో వ్యాపించి తాడ్వాయి, ఇంద్రానగరం, నర్సింగాపురం గ్రామాలలోకి చేరింది. అందరూ అప్రమత్తం అయ్యారు. పోలీసులకు తెలిసి ఫిర్యాదు చేశారు. ఈ దుర్ఘటన ఇప్పటికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే జరుగుతుందని తెలిసింది. కానీ ఏజెన్సీ గ్రామాలకు పాకింది. పిల్లలను ఎత్తుకెళ్ళే దొంగల ముఠా గుట్టు రట్టు అయ్యింది. కానీ పారిపోయిన మరో ఇద్దరు ఆచూకీ కోసం పోలీసులు గాలించాల్సి ఉంది. వీళ్ళ వెనుక ఇంకా ఎంతమంది ఉన్నారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

## ఎస్సై ఝాన్సీ

చిన్నగూడూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త

గుడుంబాను ఎవరైనా తయారుచేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ హెచ్చరించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని పకీరతండాకు చెందిన మాలోతు వెంకన్న తన వ్యవసాయ బావి వద్ద గడుంబా తయారు చేస్తున్నాడనే సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. సుమారు 100లీటర్ల బెల్లం పానకం, 6లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారుచేస్తున్న వెంకన్నపై కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సోమన్న, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సమ్మక్క సారమ్మ జాతర

## .నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పిస్తున్న భక్తులు

## తెలుగు రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళా కోలాట బృందం

పెన్‌పహాడ్,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో కొండల మధ్య కొలువదీరిని కొంగు బంగారం, గిరిజనుల వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగనం భక్తులతో పోటెత్తింది. కాగా మొక్కుబడులలో భాగంగా నిలువెత్తు బంగారం(బెల్లం)ను భక్తులు సమర్పించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా మహిళా కోలాట ప్రదర్శన ఆలయంవద్ద ఆకర్షణగా నిలిచాయి.రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ బేబి డాన్స్ , మహిళా కోలాటాల పోటీలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటి నిర్వాహకులు జాతరకు విచ్చేసిన మహిళా కోలాట బృందాలకు, డాన్స్‌బేబి డాన్స్ క్రీడాకారులకు భోజన వసతి, త్రాగునీటి వసతి కల్పించారు.కోలాట బృందం ఆర్గనైజర్లు క్రీడలను క్రమ పద్దతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నాతాల వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు బండి ధనమ్మ రామ్మిస్తారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, బెల్లంకొండ శ్రీరాములు,బండి మధుసూదన్‌రెడ్డి,బండి రవీందర్‌రెడ్డి, గుత్తికొండ రాంరెడ్డి,కుందూరి వెంకటరెడ్డి,దేవిరెడ్డి రాంరెడ్డి, బొల్లికొండ వీరాస్వామి,దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,బచ్చకనఊరి జానయ్య, వరకాల అంజయ్య, కోలాట బృందం ఆర్గనైజర్లు దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,సందీప్‌రెడ్డి,బండి సతీష్‌రెడ్డి,బాల ప్రవీణ్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# గోడ కూల్చారు...శిక్ష విధించారు

## -ఒక్కొక్కరికి సంవత్సరం మూడు నెలల ఖైదు-రూ.12,500 జరిమానా!

పరకాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధిలోని సీతారాంపురంలో నల్లెల లింగమూర్తికి చెందిన ప్రహరీ గోడను కూల్చి వేసిన 5గురు నిందితులకు పరకాల సివిల్ కోర్టు జడ్జి శిక్ష విధించారు.ఒక్కొక్కరికి రూ.2500 జరిమానాతో పాటు ఏడాది మూడు నెలల కఠిన కారాగార శిక్ష విధించారు.పరకాల సీఐ రవిరాజు కథనం ప్రకారం 2016న మైక మోగిలయ్య, భిక్షపతి రమేష్, సూరమ్మ, ఉమాలపై నల్లెల లింగమూర్తి పరకాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి చార్జి షీటును కోర్టుకు సమర్పించారు.విచారణ చేపట్టిన పరకాల సివిల్ కోర్టు జడ్జి సాక్షులను విచారించి శిక్ష విధించారు.సాక్షుల విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్ధ కుమార్ సాక్ష్యం ప్రవేశపెట్టి నిందుతులకు శిక్ష పడేలా చేశారు.కోర్టు విధులను సక్రమంగా నిర్వహించిన కోర్టు కానిస్టేబుల్ చిలువేరు బాబును పరకాల సిఐ రవిరాజు అభినందించారు.

# ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

నూతనకల్,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల ఎస్ఐని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్,ప్రధాన కార్యదర్శి భత్తుల సాయిలు గౌడ్,నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, చూడి లింగారెడ్డి,బద్దం ప్రశాంత్‌రెడ్డి,బత్తుల విద్యాసాగర్,బత్తుల విజయ్,కొచ్చర్ల బాబు ,తదితరులు ఉన్నారు.

# డ్వామా పిడికి ఘన సన్మానం

మోతె,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా అగ్రోస్ రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ద్వమా పిడి మధుసూదన్ రాజును అగ్రోస్ రైతు సేవా కేంద్రం సభ్యుడు కాకి శశిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి బొకె అందజేశారు. ఈ సందర్భంగా శశిరెడ్డి మాట్లాడుతూ అగ్రోస్ రైతు సేవా కేంద్రాలకు సహకరించాలని కోరారు.ఆయన వెంట రైతు సేవా కేంద్రం సభ్యులు ఉన్నారు.

# బిటి రోడ్డు పరిశీలన

మోతె,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని సిరికొండ నుండి బురకచర్ల వరకు వేసిన బిటి రోడ్డు పనులను శుక్రవారం జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. రెండుకోట్లకు పైగా నిధులతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు

# స్వామివారిని దర్శించుకున్న కొప్పుల, పుట్ట

కాళేశ్వరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి పెద్దపల్లి జడ్పీ ఛైర్‌పర్సన్ పుట్ట మధు శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి ముందుగా అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శానానంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

**-రాంరెడ్డి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ**

ఇటీవల జనగామ దగ్గర రైలు ప్రమాదంలో చనిపోయిన చల్ల విష్ణు కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీమంత్రి, జడ్పీ ఛైర్మన్‌లు



మాట్లాడారు. 10సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేనట్లుగా అనిపిస్తుందని అన్నారు. మాటిమాటికీ కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుపైన అనవసరపు రాధాకథంతాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ దృష్టిపెట్టాల్సింది ప్రాజెక్టులపైన కాదని ప్రజలకు ఇచ్చిన హామీల పైన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఆరు గ్యారంటీల అమలు చేసి మాట్లాడాలని అఆగ్రహ. ఆనాడు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇసుక దందాపైన ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రి ఇతర మంత్రులు నోటికి ఇష్టం విచ్చునట్లు మాట్లాడారని, ఇప్పుడు నడుస్తున్న ఇసుక అక్రమ దందాని ఎందుకు అడ్డుకోవడం లేదని అన్నారు. ఆలయ ఛైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు, ధర్మకర్త అడప సమ్మయ్య, మాజీ ధర్మకర్త కొండ్ర ఓగేష్ గౌడ్, గంగిరెడ్డి తిరుపతి రెడ్డి, మేకల సురేష్, రేవెల్లి రాకేష్, దేది రాకేష్, బిఆర్ఎస్ సీనీయర్ నాయకులు పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## మానవత్వం చాటుకున్న నాగుల సంతోష్

కాళేశ్వరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



కాళేశ్వరం గ్రామానికి చెందిన నాగుల సంతోష్ కొందరి మిత్రులతో కలిసి గురువారం వన దేవతలైనటు వంటి శ్రీ సమ్మక్క-సారలమ్మ దర్శనం కోసం మేడారం వెళ్లినటుల తెలిపారు. సమ్మక్క తల్లి గద్దెపైకి వచ్చే క్రమంలో సంతోష్ మొబైల్ ఉన్న జేబులో ఎవరో అనుమానితుడు మొబైల్‌ని దింగిలించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. చాకచక్యంగా గమనించిన బాధితుడు ఎవరు మీరు అని అడగగ సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి మిత్రుల సాయంతో సదరు అనుమనితున్ని పట్టుకుని జేబులు వెతకగా 8మొబైల్స్ దొరకగా అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఐదు ఫోన్‌సని అప్పగించేశారు. మిగతా మూడు మొబైల్స్ సంతోష్ దగ్గర భద్రపరచి మొబైల్ యజమానులకు సమాచారం అందించగా అందులో వరంగల్‌కు చెందిన ప్రవీణ్‌కు శుక్రవారం మొబైల్ అందజేశారు. కాగా నాగుల సంతోష్‌ను గ్రామస్థులు, పలువురు అభినందిస్తున్నారు.

# జాతీయ జెండాను అవమానపరిస్తే దేశ ద్రోహులే

నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

పంజాబ్ రాష్ట్రంలో డిల్లీ సరిహద్దుల్లో అన్నదాత ముసుగులో కొంత మంది జాతీయ జెండాను తొక్కుతూ అవమానపర్చిన వ్యక్తులను వారికి సహకరించిన వ్యక్తులను కఠినంగా శిక్షించడంతో పాటు దేశ బహిష్కరణ చేయాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు తడుక అశోక్‌గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తుడక అశోక్‌గౌడ్ రాంచందర్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతు ధర్నాల పేరుతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు



కొంత మంది విదేశీయుల అండదండలతో భారతదేశ సౌభ్రాతృత్వమైన జాతీయ జెండాను అవమాన పరుస్తూ జాతీయ జెండాలో బంతిని చుట్టి కాలితో తన్ని అవమాన పర్చడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్ రాష్ట్ర సరిహద్దులతో పాటు డిల్లీ కేంద్రంలోని ఈ సంఘటన చోటుచేసుకున్నప్పటికి అక్కడి ప్రభుత్వాలు ఇలాంటి దేశ ద్రోహులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమని వారు దుయ్యబట్టారు. కొన్ని పార్టీల నాయకులు కొంత మంది ఇలాంటి దేశ ద్రోహ పనులను ప్రోత్సహిస్తున్నారని అలాంటి వారివల్ల దేశ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించడంతో పాటు దేశ బహిష్కరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయులుగా పార్టీలకు అతీతంగా ఉద్యమించి దేశ ద్రోహులను తరిమికొడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కామర పాపయ్య, బోళ్ల నారాయణ, యువమోర్చా నాయకులు తడక వినయ్, సుదగాని ప్రమోద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుపతమ్మతల్లి ఇరుముళ్ళు

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:

మండల పరిధి గోపాలపురం గ్రామంలో శ్రీతిరుపతమ్మ తల్లి ఆలయంలో తిరుపతమ్మతల్లి మాలధారణ స్వాములకు ఇరుముడ్ల కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలో 15మంది శ్రీతిరుపతమ్మ తల్లి మాలధరించి పీటంను ఏర్పాటు చేసుకొని 41రోజులు నిష్టగా పూజలు నిర్వహించి శుక్రవారం తిరుపతమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వాములు మాలధారణస్వాములకు భక్తిశ్రద్ధలతో ఇరుముడులు కార్యక్రమం నిర్వహించారు. మాలధారణ స్వాములు, భక్తులు తిరుపతమ్మ తల్లి నామస్మరణ, సంకీర్తనలతో ఆలయం మారుమ్రోగింది. ఎంపిటిసి ధనియా కుల రాజకుమారి, మండల కాంగ్రేస్ పార్టి అధ్యక్షులు ధనియాకుల రామారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు పూలమాలలు వేశారు. కాంగ్రేస్‌పార్టి నాయకులు నవీన్, మహేష్, అశోక్, తదితరులున్నారు.

## రైతాంగ పోరాటం పై కేంద్ర ప్రభుత్వ ధమనకాండ నశించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త

రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటంపై కేంద్ర ప్రభుత్వం హర్యాన పోలీసులతో కాల్పులు జరిపించి ఆ కాల్పుల్లో రైతు కరణ్ సింగ్ అమరుడయ్యాడు. కేంద్ర ప్రభుత్వ నిర్భంధ కాండను నిరసిస్తూ శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్ మిత్రులైన ఆధాని, అంబానీలకు అప్పచెప్పాడని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ అమ్మకానికి పెట్టి చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించకుండా దేశంలో నిరుద్యోగాన్ని పెంచడాని, దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీశాడని అన్నారు. రైతు పండించిన పంటకు పార్లమెంటులో మద్దతు ధరల చట్టం తెస్తానని వ్రాతపూర్వక హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ చట్టం ఉషే లేదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వినాశకరమైన నాలుగు కార్మిక కొడులను తీసుకువచ్చాడని అన్నారు. ఈ మోడీ వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు హన్మకొండ శ్రీధర్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, బేంబెలి మాలహల్ రావు, బుర్రి ఆంజనేయులు, గడ్డమీది బాలకృష్ణ, రుద్రారపు లక్ష్మి, జగన్నాధం కార్తీక్, గణిపాక విలియం కేరి, దాసరి నరేష్, ఐటీపాముల వెంకన్న, సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# భక్తి పరవశంతో నిండిన పూరేడుగుట్ట

**-తల్లుల సన్నిధిలో భక్తజనం..**

చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని వెంచరామి పూరేడుగుట్ట సమ్మక్క-సారలమ్మ జాతర భక్తులతో కికిక్కరిసిపోయింది. మనమంతా భక్తి పరవశంతో నిండిపోయింది. భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లులుగా సమ్మక్క-సారలమ్మలను భక్తులు భావించి, మొక్కులు చెల్లిస్తూ ఉంటారు. మినీ మేడారం జాతరగా ప్రసిద్ధి చెందిన వెంచరామి పూరేడు గుట్ట సమ్మక్క-సారలమ్మ జాతర శుక్రవారం భక్తజన జాతరగా మారింది, గత మూడు రోజులుగా భక్తులు సమ్మక్క-సారలమ్మ తల్లులు వనం నుండి జనంలోకి రావడంతో అమ్మవార్ల గద్దెలపై ఆసీనులనై భక్తులకు దర్శనమిచ్చారు. ఒడిబియ్యం, ఎత్తు బంగారం సమర్పించి భక్తులు మొక్కులు



చెల్లించుకుంటున్నారు. జాతరలో సాంప్రదాయ పద్ధతిలో పూజారులు తల్లులకు పూజ నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. జాతరకు పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి భక్తులు పెద్ద ఎత్తున రావడంతో జాతర భక్తులతో కిటకిటలాడింది. జాతరలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, విద్యుత్, స్నానఘట్టాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మానేరు చలివాగులో గత మూడు రోజులుగా భక్తులు తిష్టవేసి సమ్మక్క-సారలమ్మ తల్లులనే పిల్లపాపలతో దర్శించుకొని మొక్కులు సమర్పించారు. జాతరలో భక్తుల కోసం హోటళ్లు, మిఠాయిలు, పిల్లలకు ఆట వస్తువులు, తదితర షాపులు వెలిసాయి. ఆజతరలో మహత్మగాంధీ వేషాధారణతో ఓపిల్లాడు ఆకర్షణగా నిలిచాడాఉ. సమ్మక్క-సారలమ్మ తల్లుల రాకతో మొక్కులు చెల్లించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో పూరేడుగుట్ట జాతర జనంతో పులకరించంది. సుమారు లక్ష మంది భక్తులు జాతరకు హాజరైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# మేడారం మహాజాతరలో పాల్గొనడం చాలా సంతోషకరం

**-తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్**

**-కేంద్ర గిరిజన మంత్రితో కలిసి సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ దంపతులు**



*ప్రభాతవార్త- వరంగల్:*

కుంభమేళా మేడారం మహాజాతరలో



గవర్నర్‌గా 3వ సారి పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ కేంద్ర గిరిజన మంత్రి అర్జున్‌ముండాతో కలిసి మేడారం మహాజాతరలో కొలువుతీరిన సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. మేడారం మహాజాతరలో పాల్గొనేందుకు వచ్చిన గవర్నర్ దంపతులు, గిరిజన మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి దాసరి అనసూయ(సీతక్క), ఐటి పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఘనస్వాగతం పలికారు. అనంతరం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరు ముఖ్యంగా గిరిజనులు సంతోషంగా ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని గిరిజనులకు అతిపెద్ద పండుగ మేడారం మహాజారతలో మూడవ సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని గవర్నర్ తెలిపారు. తెలంగాణ కుంబమేళ మేడారం మహాజాతర సందర్భంగా దేశంలోని గిరిజనులందరికి ప్రత్యేక శుభాకాంక్షలు గవర్నర్ తెలిపారు. లక్షలాది మంది భక్తులు వచ్చి అమ్మవార్లకు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారని జాతరలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం చర్యలు తసుకొందని అన్నారు. గవర్నర్‌గా విధులు నిర్వహిస్తూ తాను సైతం ఆరు గిరిజన, ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందని, ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం అవసరమైతే కృషి చేస్తామని గవర్నర్ పేర్కొన్నారు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్‌ముండా మాట్లాడుతూ దేశాభ్యున్నతిలో ఆదివాసీలు గిరిజనులు కీలక పాత్ర పోషిస్తున్నారని దేశవ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది ఆదివాసీలు, గిరిజనులు నివసిస్తున్నారని ఈ మహాజతర సందర్భంగా వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. మేడారం మహాజాతరకు వచ్చి అమ్మవార్లను దర్శించుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజనులు సైతం మేడారం మహాజాతర గురించి తెలుసుకోవాలని రాభోయే రోజుల్లో ఇక్కడ అమ్మవార్లను దర్శించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రులు తెలంగాణ గవర్నర్‌కు కేంద్ర గిరిజన మంత్రులు సత్కరించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్



ఇలాత్రిపాఠి, ప్రత్యేక నోడల్ అధికారులు, ఆర్వి కర్నన్, కృష్ణఆదిత్య, జిల్లా ఎస్పీ శబరీష్, ఇతర ఉన్నతాధికారులు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలి

*అశ్వాపురం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త.*

భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటి ఆదేశానుసారం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డి పిలుపుమేరకు ఈ నెల20 నుండి నిర్వహిస్తున్న విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తాటిపాముల ఐలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పార్టీ మండల నాయకులతో కలసి విజయసంకల్పయాత్ర గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న సాయంత్రం నాలుగు గంటలకు పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణంలో నిర్వహించు బైక్ ర్యాలీ మరియు కార్నర్ సమావేశాన్ని జయద్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి ప్రభారి అజ్మీర కృష్ణవేణి నాయక్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## లక్ష్మీనగరంలో చోరీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న నటరాజ్ సూపర్ మార్కెట్ షటర్ తాళ్లలను అర్ధరాత్రి ఇద్దరు గుర్తు తెలియని దుండగులు పగలగొట్టే ప్రయత్నం చేశారు. ఎంతకి తాళ్లలు తెరుచోచుకోక పోవడంతో సుమారు అర్ధగంట సేపు షాపు వద్దనే తాళ్లలు తీయుటకు ప్రయత్నించారు. తమ ప్రయత్నం విఫలం అవడంతో పక్కనే ఉన్న ఒక పురుగు మందుల షాపు తాళ్లలను పగలగొట్టి షాపులోకి చోరబడి కొంత నగదును ఎత్తుకెళ్లారు. దొంగలు నటరాజు సూపర్ మార్కెట్ వద్ద తాళ్లలు పగలగొట్టే దృశ్యాలు సిసి కెమెరాల రికార్డ్ అయ్యాయి. ఇద్దరు వ్యక్తులు ముసుకు వేసుకొని చోరీకి ప్రయత్నించినట్లు సీసీ కెమెరాలు రికార్డ్ అయ్యాయి. మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో దొంగలు సంచరించడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు.

## రాబడి రాని వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టి నష్టపోకండి

**-అధికారులకు సూచించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త:*

మన ఉద్యోగులులో కొంతమంది వారికి వస్తున్న చిన్న జీవితంలోని ముఖ్యమైన కొంత భాగాన్ని అవగాహన లోపంతో పెట్టుబడులు పెట్టడడం, లేదా వివిధ స్కీంలు కట్టి నష్టపోతున్నట్లు నా దృష్టికి వచ్చినందున వివిధ బ్యాంక్ సిబ్బంది చేత అవగాహన కల్పించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న యూనిట్ ఆఫీసర్లు, సిబ్బందికి నిపుణులైన బ్యాంకర్స్, ఇన్‌వెస్టర్‌లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న ఎక్కువ శాతం మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ అయిన తర్వాత కొందరికి పెన్షన్ కూడా రాని పరిస్థితి ఉందని, అందుకు తెలిసో, తెలియకో లేక ఎవరినో నమ్మి రాబడి లేని వాటిలోనూ లాభాలు వస్తున్నాయని పెట్టుబడి పెట్టి నష్టపోకుండా సొంతంగా అవగాహనతో నష్టం లేకుండా కుటుంబాలకు తోడుగా ఉండే ఆర్థికపరమైన అవగాహన కల్పించుకొని, సరి అయిన ఆర్థికరమైన మార్గంలో నడుచుటకు బ్యాంకర్స్, ఇన్‌వెస్టర్లు వివిధ ఫిక్స్ డిపాజిట్‌కి తలసరి ఆదాయం ఎంత వస్తుందో వారి సూచలను పాటించి ఆర్థిక అభివృద్ధి దిశగా పయనించి తమ కుటుంబాలను పోషించుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం వివిధ బ్యాంకుల నుండి వచ్చిన బ్యాంకర్స్, ఇన్‌వెస్టర్లు డబ్బును ఏ విధంగా పొదుపు చేయాలో, కాల పరిమితికి సంబంధించిన అంశాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్‌బాబు, ఏసిఎంఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు, మేనేజర్ ఆదినారాయణ, జేడిఎం హరికృష్ణ, వివిధ బ్యాంకుల నుండి వచ్చిన ఇన్‌వెస్టర్లు హేమంత్, స్పందన, రమేష్, ముకేష్, శ్రీనివాస్, ఐటిడిఏ కార్యాలయం తదితరులు పాల్గొన్నారు.




## వన దేవతలను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు

*భీమదేవరపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసి బీఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. శుక్రవారం కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్ వనదేవతలైన సమ్మక్క సారలమ్మ గద్దెలపై ప్రత్యేక పూజలు జరిపి బుక్కులు చెల్లించు కున్నారు. జెడ్పిటిసి వంగ రవి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్ద సమ్మయ్య, నవాబ్ పాషా, రాజిరెడ్డి, మాడుగుల అశోక్, సాతుర్, ఆంజనే యులు, జక్కుల నాగరాజు, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా గ్రంథాలయాన్ని సందర్శించిన సాహితీవేత్త

*భీమదేవరపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



ముల్కనూర్ ప్రజా గ్రంథాలయాన్ని రాష్ట్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత వారాల ఆనందం సందర్శించారు. శుక్రవారం ప్రజా గ్రంథాలయాన్ని సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందిన పుస్తక పఠనం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఆవశ్యకమైనదని అన్నారు. నా జీవిత గమనంలో పుస్తకాలే సర్వస్వం అని, నేను రచించిన కొన్ని గ్రంథాలను ప్రజా గ్రంధాలయానికి బహుకరిస్తున్నానని, గ్రామీణ ప్రాంతంలో ఈ గ్రంథాలయం ప్రభుత్వ సహకారం లేకుండానే దాతల చేత ఏర్పాటు చేసిన ప్రజా గ్రంథాలయ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గొల్లపల్లి లక్ష్మయ్య, డాక్టర్ ఏదిలాపురం తిరుపతి, తాళ్లపల్లి వీరేశం, మెట్టు సుగంధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

*పరకాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



పర కాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలోని ఆగ్రంపాడ్ గ్రామంలోని శ్రీ సమ్మక్క-సారక్క అమ్మవార్లను కుటుంబ సమేతంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు అమ్మవార్ల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. సమ్మక్క తల్లి భక్తుల కొంగు బంగారం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు, పోలీసు ఉద్యోగుల సేవలు

<u>మేడారం, ప్రభాతవార్త :</u>
ప్రయాణికులను చేరవేసేందుకు ఆర్టీసీ కార్మికులు వేలాదిమందిగా విధులు నిర్వహించారు. రాత్రి వెనుక, పగలు వెనుక ప్రయాణికులను తరలించారు. జాతర 17 రోజుల ముందు నుండి విధులు నిర్వహించి జాతర ముగిసిన అనంతరం కూడా విధుల్లో ఉన్నారు. వీరితో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీకార్యదర్శులు, డీపీవో వెంకయ్య ఆద్వర్యంలో డీఎల్‌పీవోలు 15 రోజుల పాటు పారిశుద్ధ్య పనుల చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు గాను నిత్యం సేవలందించారు. ఈ కార్యక్రమంలో డీపీఎల్‌వో స్వరూపరాణి, మరొకరు రాణి, శ్రీదేవి, మమత, డీపీవోలు శ్రీధర్‌రావు, శ్రీనివాసరావు, మంగయ్య, అనిల్‌కుమార్, శ్రద్ధదాస్, పంచాయతీ కార్మికులు కొర్నిబెల్లి సతీష్‌కుమార్, రాజు, మధుకర్, శ్రావణ్‌కుమార్, ధర్మేందర్, భూక్యా రమేష్, లావణ్య, సరిత, భాగ్యశ్రీ, అనిల్‌కుమార్, రవికుమార్, తాడ్వాయి మండలం నుండే కాకుండా ములుగు జిల్లాలోని 9 మండలాలకు చెందిన పంచాయతీకార్యదర్శులు ఈ కార్యక్రమంలో సేవలందించారు.

# 'చల్లటి' ఉపాధి

### -పల్లె గడపల్లో వెలసిన జ్యూస్ సెంటర్లు
### -ఐస్‌క్రీం, పండ్ల రసాలతో ఉపాధి
### -శీతల పానీయాలకు పెరుగుతున్న డిమాండ్
### -ఊపందుకుంటున్న సీజనల్ వ్యాపారం




<u>ప్రభాతవార్త- పరకాల:</u>
రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో ప్రజలు చల్లటి పానీయాలు తాగేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎండాకాలం రావటంతో చల్లటి శీతల పానీయాల వ్యాపారం బాగా పెరిగింది.

వేడిమి నుంచి ఉపశమనం....

నిత్యం పరకాల పట్టణానికి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ పనులపై రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు కూల్ డ్రింక్స్, పండ్ల రసాలు, పుచ్చకాయలు తదితర వాటిని సేవిస్తూ ఉపశమనం పొందుతున్నారు. ప్రజలు తమ దాహార్తిని తీర్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పట్టణ, మండల కేంద్రాలతో పాటు నిత్యం జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో శీతల పానీయాల దుకాణాలు, జ్యూస్ సెంటర్లు, పండ్ల దుకాణాలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు. అంతేకాకుండా పల్లెల్లో ద్విచక్ర వాహనాలపై తోపుడు బండ్లపై ఐస్ క్రీమ్‌లు అమ్ముతూ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఎండలు పెరుగుతుండటంతో కూల్‌కూల్‌గా ఉండి వాటిని అమ్ముతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దుకాణాలను ఏర్పాటు చేసుకొని జోరుగా ఉపాధి పొందుతున్నారు.

# సిఎస్ఐ చర్చి ప్రారంభం

<u>పరకాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త</u>
పరకాల పట్టణంలో నూతనంగా నిర్మించిన సిఎస్ఐ చర్చ్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో సిఎస్ఐ సంస్థను స్థాపించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శుక్రవారం 100 సంవత్సరాల వేడుకల సందర్భంగా పరకాల సిఎస్ఐ సెంట్ పౌల్స్ చర్చి(దేవాలయం)ను కరీంనగర్ అధ్యక్ష మండలం రెవ,బిషప్ రూబెన్ మార్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనకు,సమాజ శ్రేయస్సుకు ఆచరణీయమని తెలియజేశారు. ప్రజలందరూ కుల,మత బేధాలు లేకుండా తోటి వారికి సహాయం చేయాలనేదే దేవుని లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను, ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, నడికూడ మండల అధ్యక్షులు బొల్లారపు అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,కాంగ్రెస్ పట్టణ నాయకులు మడికొండ సంపత్, మడికొండ చంగల్, బొచ్చు ఆనంత్, ఒంటేరు సుధాకర్, బొచ్చు మహేష్, బొచ్చు మహేందర్, బొచ్చు వినోద్, బొచ్చు రవికుమార్ పాల్గొన్నారు.



# దేవుడి సన్నిధిలో పోలీసుల అత్యుత్సాహం

### గవర్నర్ వస్తున్నారని భక్తులను
### గద్దెల వద్ద నుండి ఈడ్చికెళ్లిన పోలీసులు
### ఆగ్రహం వ్యక్తం చేసిన మేడారం భక్తులు

<u>ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :</u>
మేడారం జాతరలో శ్రీ సమ్మక్క సారలమ్మల జాతరలో గద్దెల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులు శుక్రవారం అత్యుత్సాహం ప్రదర్శించారు. గద్దెల వద్ద దర్శనం చేసుకుంటున్న భక్తులను గవర్నర్ వస్తున్నారని





ఈడ్చుకెళ్లారు. దీనితో తల్లులను దర్శించుకుంటున్న మహిళలు, పురుషులు పిల్లా పాపలతో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అటు గవర్నర్ తమిళిసై ఇటు సిఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా పోలీసులు భక్తులను గద్దెల వద్ద నుండి ఖాళీ చేయించారు. వారి దర్శనం సందర్భంగా రెండు సార్లు మేడారం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద కొద్దిసేపు భక్తులు లేక ఖాళీగా కనిపించింది.




# మునిసిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా బదిలీ

<u>వరంగల్, ప్రభాతవార్త :</u>
తెలంగాణలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా బదిలీ అయారు. ఆయన జనగామ జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. జనగామ కలెక్టర్ శివలింగయ్య జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశించింది. కాగా, వరంగల్ మునిసిపల్ కమిషనర్ ఇంకా ఎవరిని నియమించలేదు.

# ఘనంగా గోమాత పూజ

<u>హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త</u>



మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరి ్సంహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎంపి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతి శు క్రవారం గోమాతకు దాతల సహకారంతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గోపూజకు సహకరించిన మంత్రి ప్రగడ వంశీ శరత్, కొత్తకొండ సుదర్శన్‌రావు, ఆరెల్లి రామకృష్ణగౌడ్, పోగంటి రంగరామానుజన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై వ , అశోక్, బ్రహ్మం, ఆలయ సిబ ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సంత్‌సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

<u>మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త</u>
ఈనెల 24న మిర్యాలగూడలో జరగనున్న సంత్‌సేవాలాల్ జయంతి ఏర్పాట్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్‌సేవాల్ జయంతికి బంజారా నాయకలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు,మహిళలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బంజారా భవన్ వరకు ర్యాలీ, బంజారా మహిళల వేషాధారణ, డప్పువాయిద్యాలు, కోలాట బృందంచే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవితేజ, నాగునాయక్, సిద్దునాయక్, దశరథనాయక్, సీతారాంనాయక్, మాన్యానాయక్, పాచ్చునాయక్, రాకేష్, మంగ్యానాయక్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు

## అత్మ ఉద్యోగులను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలి

<u>మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త</u>
అత్మ ఉద్యోగులను వ్యవసాయశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ అత్మస్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడావత్ కృష్ణనాయక్ కోరారు. తెలంగాణ అత్మస్టాఫ్ అసోసియేషన్ యూనియన్ అధ్వర్యంలో ముద్రించిన డైరీని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, అచార్య కోదండరాంల చేతులమీదుగా అవిష్కరింప చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వ్యవసాయశాఖకు అనుబంధంగా 12 సంవత్సరాలుగా అత్మలో పనిచేస్తున్న తమకు ఇంక్రిమెంట్, పిఆర్సి ఇవ్వడం లేదన్నారు. మణిపూర్ సిక్కిం తరహాలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రధానకార్యదర్శి ఎం.సురేందర్‌రెడ్డి, ట్రెజరర్ జ్యోతిలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ అపర్ణరెడ్డి, సాయిచరణ్, రవీందర్, వినోద్, స్పందన, జయంతి, కిరణ్, అత్మ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.. మంత్రి పొన్నం

**వీణవంక, ప్రభాత వార్త:** ఈ ప్రాంత ప్రజలు సమ్మక్క సారలమ్మల దీవెనలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ లను మంత్రితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు తెలంగాణను పరిపాలించిన ప్రభుత్వాన్ని అసహ్యించుకున్న ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకుని వచ్చారని అన్నారు. కొంత మంది నియంతృత్వ పోకడలతో ప్రభుత్వాన్ని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఆలాంటి వారు తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ లను జాతర కమిటి చైర్మన్, ధర్మకర్త పాడి ఉదయనందన్ రెడ్డి పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డితో పాటు వీణవంక, జమ్మికుంట మండల కాంగ్రెస్ నేతలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం



పలికారు. ఆయన వెంట పిసిసి మెంబర్ కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డిలు పాల్గొన్నారు.

## టిబి రహిత గ్రామ పంచాయతీల తనిఖీ

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** టిబి రహిత గ్రామ పంచాయతీల అవార్డుల పంపిణీ కోసం సదరు గ్రామాలను తనిఖీ చేస్తున్నామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ పిహెచ్సి కమాన్‌పూర్ పరిధిలోని సిద్ధిపల్లి గ్రామాన్ని సందర్శించి, టిబి రహిత గ్రామ పంచాయతీ సర్టిఫికేషన్‌కు కావాల్సిన మార్గ దర్శకాల ప్రకారం ఎంపిక కోసం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం వివిధ నిర్మూలన కార్యక్రమాలను చేపడుతూ ప్రోత్సాహకాలను అందిస్తుందని, ఇందులో భాగంగా టిబి నిర్మూలన కార్యక్రమాలను చేపట్టి, అమలు చేసిన గ్రామాలలో టిబి కేసులు నమోదు కానీ గ్రామాలను టిబి రహిత గ్రామ పంచాయతీలుగా గుర్తించడం



జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగును క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రైతులతో సమావేశం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని, రైతులు సంఘటితంగా ఉంటే మరిన్ని లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూలపల్లి మండల కేంద్రంలో ఉన్న కూరగాయల సాగును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు చేస్తున్న మల్లేశం, తిరుపతి రెడ్డి అనే రైతుల పొలాలను పరిశీలించిన కలెక్టర్ కూరగాయల సాగులో వస్తున్న లాభం, పెట్టుబడి, పండిస్తున్న పంట, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరభంగా కలెక్టర్‌మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు అధికంగా జరుగుతుందని, రైతులు మంచి లాభాలు పొందుతున్నారని, ఇది చాలా ప్రశంసనీయమని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ



అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్మయి, శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.

## పూర్తిగా బలహీనపడిన బీఆర్ఎస్

**- స్వల్ప వ్యవధిలో కాంగ్రెస్‌పై ప్రజావ్యతిరేకత నెలకొంది**
**- బీజేపీ గెలిచే స్థానాల్లో కరీంనగర్ టాప్**
**- చింతకుంట, రేకుర్తిలో సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్న బండి సంజయ్**
**- నిలువెత్తు బంగారాన్ని సమర్పణ**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా బలహీనపడిందని, స్వల్ప వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపైనా ప్రజా వ్యతిరేకత వచ్చిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. శుక్రవారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం సమీపంలో రూ.10లక్షల నిధుల వ్యయంతో బండి సంజయ్ కుమార్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కార్యాలయానికి వెళ్లిన బండి సంజయ్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ సర్వే నివేదికలు చూసినా బీజేపీ ముందంజలో ఉందన్నారు. బీజేపీ గెలిచే స్థానాల్లో నెంబర్ వన్ ప్లేస్‌లో కరీంనగర్ ఉందన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలంతా గ్రామగ్రామానికి వెళ్లి కేంద్ర పథకాలపై ప్రచారం చేయడంతో



పాటు మోడీ సాధించిన విజయాలను గుర్తు చేస్తూ అత్యధిక మెజారిటీతో బీజేపీ గెలిచచేలా చేయాలని కోరారు. అనంతరం చింతకుంటకు బండి సంజయ్ వెళ్లి, పార్టీ నాయకులతో కలిసి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారుల ఆశీస్సులందుకున్నారు. అనంతరం రేకుర్తి వెళ్లి సమ్మక్క సారలమ్మకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించారు.

## కమలాపూర్ మినీ మేడారం జాతరలో భక్తుల సందడి

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలంలోని మినీ మేడారం జాతరలు భక్తజనంతో కిటకిటలాడాయి. కమలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర జనసందోహంగా మారాయి. శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చారు. కమలాపూర్ సమ్మక్క సారలమ్మలు పూజారులు ప్రత్యేక పూజలు చేసి సమ్మక్క తల్లిని డప్పుచప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య గద్దెపై ప్రతిష్ఠించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలపై కొలువు తీరడంతో మహా జాతర ఘట్టం ప్రారంభమైంది. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. మాదన్నపేట, కన్నూరు, మర్రిపల్లి గూడెం గ్రామాలలో సమ్మక్క సారలమ్మ లు గద్దెలను కొలువు తీరడంతో భక్తులు అధిక సంఖ్యలో వన దేవలను దర్శించుకున్నారు. మొక్కులు అప్పజెప్పారు. ఆయా గ్రామాలలో జాతర ఏర్పాట్లను కమిటి చైర్మన్లు, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. అన్ని ఏర్పాట్ల మధ్య మండలంలోని ఆయా గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతరలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు వారి యొక్క మొక్కు లు సమర్పించుకున్నారు.



## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

**- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ దంపతులు అంతర్గాం మండలం గోలివాడ, గోదావరిఖనిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లుల చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం జాతర నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత దేవాదాయ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం బందోబస్తును పర్యవేక్షించిన రామగుండం సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ కుంభ మేళా సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు మేడారంలో బందోబస్తును శుక్రవారం పర్యవేక్షించారు. ప్రపంచంలోనే అతి పెద్ద జాతరగా పిలువబడే సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో కోట్లాది మంది భక్తులు వచ్చి వనదేవతలను దర్శనం చేసుకుంటున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు, నిఘాను చేపట్టిందని తెలిపారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ శుక్రవారం మేడారంలో ఏరియల్ సర్వేలో భాగంగా ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో ట్రాఫిక్, బందోబస్తును పర్యవేక్షించారు.

## దేశ భవిష్యత్ నిర్మాణంలో గ్రంథాలయాలు పాత్ర కీలకం

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ**

**ముత్తారం, ప్రభాతవార్త:** దేశ భవిష్యత్ నిర్మాణంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ అన్నారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావి భారత పౌరులు తరగతి గదుల నుంచి వస్తారని, ఆ పౌరులను ఉన్నత శిఖరాలకు చేర్చి దేశ భవిష్యత్ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర గణనీయమైందని అన్నారు. పోటీ పరీక్షలకు పాల్గొనే యువకులు, పాఠకులు గ్రంథాలయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, ఎంపిటిసి పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఎంపిడిఓ లలిత, తహశీల్దార్ సుమన్, ఎంపిఓ వేణు మాదవ్ తదితరులున్నారు.



వార్త











# ఉప్పొంగిన భక్తి పారవశ్యం

**శివసత్తుల పూనకాలు, ప్రత్యేక ఆకర్షణగా హిజ్రాలు**

**అమ్మవార్లకు ఆదివాసి యువత సేవలుఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన**

*వరంగల్, ప్రభాతవార్త :*

కుంభమేళ మేడారం జారతలో భక్తులు భక్తి పారవశ్యంతో ఉపొంగిపోతున్నారు. శుక్రవారం సమక్క, సారలమ్మలు వనం నుంచి జనంలోకి గద్దెలపై కొలువుదీరడంతో శివసత్తులు పూనకాలతో శివాలెత్తారు. ఆదివాసి సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించే మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతరలో ఆదివాసి యువత ముఖ్యభూమిక పోషిస్తున్నారు. అమ్మవార్ల జాతర మొదలు నుంచి ముగింపు వరకు అమూల్యమైన సేవలు అందిస్తున్నారు. మేడారం పరిసర గ్రామాల ఆదివాసి యువకులు తమ ఆరాధ్యదైవంగా కొలిచే సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులతో కలిసి మండెమెలిగే పండుగా నాటి నుంచి అమ్మవార్లు వనప్రవేశం చేసే వరకు మేడారం మహాజారతలో కీలక పాత్ర పోషిస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా గద్దెల వద్ద, జాతరలో ప్రతీ చోట వలంటీర్లుగా వ్యవహరిస్తూ సేవలను అందిస్తున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా హిజ్రాలు**

మేడారం జాతర మొదలుకాగానే హిజ్రాలు వారి కుటుంబ సమేతంగా వనదేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. సమ్మక్క తల్లిని ఆవాహన చేసుకుని కుటుంబ సభ్యులతో డప్పుచప్పుళ్ల నడుమ మట్టితో అమ్మవార్ల గద్దెలను ఏర్పాటు చేసి బంగారం(బెల్లం), మద్యం సమర్పించి కోళ్లను మేకలను బలి ఇస్తూ అమ్మవార్లను పూజిస్తారు.

**వనదేవతలకు సారెలు సమర్పించిన శివసత్తులు..**

మేడారం జాతరలో శివసత్తులు సారెలు తీసుకుని అమ్మవారిని చేరుకుంటున్నారు. శివసత్తులు ఇంటి వద్దనే గద్దెలు ఏర్పాటు చేసి ఉపవాసాలు నిష్టలతో ఉంటూ అమ్మవారికి ఒడిబియ్యం నింపుకుని సారే చీరలు, గాజులు పెడుతారు. వీటిని తీసుకుని కుటుంబ బంధువుల సమూహంతో జాతరకు వస్తారు. వీరు జంపన్న వాగులో స్నానం చేశాక శిగమెత్తుతూ భవిష్యవాణి చెప్పడం జరుగుతుంది. అలా పూనకాలతో డప్పు చప్పుళ్లు..పూనకాలతో అమ్మవారికి సారే, ముడుపులు సమర్పించడం ద్వారా క్రతువు ముగిస్తుంది. ఈ శివసత్తులు చెప్పే భవిష్యవాణి నిజమవుతుందని ఆదివాసిల నమ్మకం.

**కోయదొరలతో కళకళ..**

కోట్లాది మంది భక్తుల కొంగు బంగారమైన సమ్మక్క-సారలమ్మ జాతరలో కోయదొరలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దట్టమైన అడవులలో దొరికే అనేక రకాల వనమూలికలను తీసుకువచ్చి జాతరకు వచ్చే భక్తులకు విక్రయిస్తున్నారు. తాము అదివాసిలమని.. అడవులలో జీవిస్తూ సమ్మక్క, సారలమ్మల ఉపవాస దీక్ష చేపట్టి నిష్టతో పూజలు నిర్వహించి అన్ని రోగాలకు సంబంధించిన మూలికలను తమ పూర్వికుల నుంచి తెలుసుకుని ఎంతో మంది రోగుల జబ్బులు నయం చేశామని తెలుపుతున్నారు.

**జాతరలో ఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన**

మేడారం జాతర పురస్కరించుకుని వివిధ ప్రాంతాల చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సాచించారు. మేడారంలోని సమ్మక్క-సాలమ్మ ఆదివాస మ్యూజియం ఆవరణలో చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి నారాయణపేట, సిద్ధిపేట, గద్వాల్, పోచంపల్లి, వరంగల్, ఆంధ్రప్రదేశ్ నుంచి దేవంగిరి, మంగళగిరి చీరల స్టాల్స్ ఏర్పాటు చేశారు. జాతరలో చేనేత వస్త్రాలు భక్తులను ఆకట్టుకోవడంతో కొనుగోలు చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు.



జన జాతర సందోహం















# ఉప్పొంగిన భక్తి పారవశ్యం

**శివసత్తుల పూనకాలు, ప్రత్యేక ఆకర్షణగా హిజ్రాలు**

**అమ్మవార్లకు ఆదివాసి యువత సేవలుఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన**

*వరంగల్, ప్రభాతవార్త :*

కుంభమేళ మేడారం జారతలో భక్తులు భక్తి పారవశ్యంతో ఉపొంగిపోతున్నారు. శుక్రవారం సమక్క, సారలమ్మలు వనం నుంచి జనంలోకి గద్దెలపై కొలువుదీరడంతో శివసత్తులు పూనకాలతో శివాలెత్తారు. ఆదివాసి సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించే మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతరలో ఆదివాసి యువత ముఖ్యభూమిక పోషిస్తున్నారు. అమ్మవార్ల జాతర మొదలు నుంచి ముగింపు వరకు అమూల్యమైన సేవలు అందిస్తున్నారు. మేడారం పరిసర గ్రామాల ఆదివాసి యువకులు తమ ఆరాధ్యదైవంగా కొలిచే సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులతో కలిసి మండెమెలిగే పండుగా నాటి నుంచి అమ్మవార్లు వనప్రవేశం చేసే వరకు మేడారం మహాజారతలో కీలక పాత్ర పోషిస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా గద్దెల వద్ద, జాతరలో ప్రతీ చోట వలంటీర్లుగా వ్యవహరిస్తూ సేవలను అందిస్తున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా హిజ్రాలు**

మేడారం జాతర మొదలుకాగానే హిజ్రాలు వారి కుటుంబ సమేతంగా వనదేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. సమ్మక్క తల్లిని ఆవాహన చేసుకుని కుటుంబ సభ్యులతో డప్పుచప్పుళ్ల నడుమ మట్టితో అమ్మవార్ల గద్దెలను ఏర్పాటు చేసి బంగారం(బెల్లం), మద్యం సమర్పించి కోళ్లను మేకలను బలి ఇస్తూ అమ్మవార్లను పూజిస్తారు.

**వనదేవతలకు సారెలు సమర్పించిన శివసత్తులు..**

మేడారం జాతరలో శివసత్తులు సారెలు తీసుకుని అమ్మవారిని చేరుకుంటున్నారు. శివసత్తులు ఇంటి వద్దనే గద్దెలు ఏర్పాటు చేసి ఉపవాసాలు నిష్టలతో ఉంటూ అమ్మవారికి ఒడిబియ్యం నింపుకుని సారే చీరలు, గాజులు పెడుతారు. వీటిని తీసుకుని కుటుంబ బంధువుల సమూహంతో జాతరకు వస్తారు. వీరు జంపన్న వాగులో స్నానం చేశాక శిగమెత్తుతూ భవిష్యవాణి చెప్పడం జరుగుతుంది. అలా పూనకాలతో డప్పు చప్పుళ్లు..పూనకాలతో అమ్మవారికి సారే, ముడుపులు సమర్పించడం ద్వారా క్రతువు ముగిస్తుంది. ఈ శివసత్తులు చెప్పే భవిష్యవాణి నిజమవుతుందని ఆదివాసిల నమ్మకం.

**కోయదొరలతో కళకళ..**

కోట్లాది మంది భక్తుల కొంగు బంగారమైన సమ్మక్క-సారలమ్మ జాతరలో కోయదొరలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దట్టమైన అడవులలో దొరికే అనేక రకాల వనమూలికలను తీసుకువచ్చి జాతరకు వచ్చే భక్తులకు విక్రయిస్తున్నారు. తాము ఆదివాసిలమని.. అడవులలో జీవిస్తూ సమ్మక్క, సారలమ్మల ఉపవాస దీక్ష చేపట్టి నిష్టతో పూజలు నిర్వహించి అన్ని రోగాలకు సంబంధించిన మూలికలను తమ పూర్వికుల నుంచి తెలుసుకుని ఎంతో మంది రోగుల జబ్బులు నయం చేశామని తెలుపుతున్నారు.

**జాతరలో ఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన**

మేడారం జాతర పురస్కరించుకుని వివిధ ప్రాంతాల చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సాచించారు. మేడారంలోని సమ్మక్క-సాలమ్మ ఆదివాస మ్యూజియం ఆవరణలో చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి నారాయణపేట, సిద్దిపేట, గద్వాల్, పోచంపల్లి, వరంగల్, ఆంధ్రప్రదేశ్ నుంచి దేవంగిరి, మంగళగిరి చీరల స్టాల్స్ ఏర్పాటు చేశారు. జాతరలో చేనేత వస్త్రాలు భక్తులను ఆకట్టుకోవడంతో కొనుగోలు చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు.





## జనజాతర సందోహం



## జనగామ వార్త

### జనగామ జిల్లా కలెక్టర్‌గా షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :



జనగామ జిల్లా కలెక్టర్‌గా షేక్ రిజ్వాన్‌భాషాను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను శుక్రవారం బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీచేయగా జనగామ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సిహెచ్.శివలింగయ్య స్థానంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న షేక్ రిజ్వాన్‌భాషాను నియమించారు. కాగా, ప్రస్తుతం జనగామ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సిహెచ్.శివలింగయ్యను జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీచేశారు.

### నిషేదిత గుడుంబా పట్టివేత

తరిగొప్పుల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :

మండలపరిధిలోని బొంతగట్టు నాగారంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి బొత్తలపర్రె గ్రామానికి వెళ్లుతుండగా మార్గమధ్యంలో ముడికె వెంకన్న బావివద్దకు వెళ్లే సరికి అక్కడ అదే గ్రామానికి చెందిన ముండావర్ బాలాజీ అనే వ్యక్తి ఏపీ 36 ఏజె 2087 నంబరుగల తన ద్విచక్ర వాహనంపై రెండు ప్లాస్టిక్స్ బాటిళ్లలో సుమారు నాలుగు లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తన ఇంటివద్దనే తయారుచేసి అమ్మడానికి వెళ్లుతుండగా పట్టుబడడంతో నాలుగు లీటర్ల గుడుంబాను, ద్విచక్రవాహనం సీజ్‌చేసి చట్టప్రకారం అతనిపై చర్య తీసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ అయ్యేల శ్వేత శుక్రవారం తెలిపారు. ఎవరుకూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గుడుంబా తయారు చేసినా విక్రయించినా కఠినచర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

### జిల్లాస్థాయి కబడ్డీ సీనియర్ పురుషుల జట్టు ఎంపికలు

రఘునాథపల్లి, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :



మండలంలోని గోవర్ధనగిరిలో ఈనెల 25న (ఆదివారం) జనగామ జిల్లాస్థాయి కబడ్డీ జట్టు ఎంపికలు జరుగుతాయని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం ఒంటిగంటకు రఘునాథపల్లి మండలం కబడ్డీ మ్యాచ్‌పై జిల్లాస్థాయి కబడ్డీ జట్టు ఎంపికలు జరుగుతాయని, ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు మార్చి 2, 3, 4తేదీలలో నల్గొండ జిల్లాలో జరుగు 70రాష్ట్రాస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ క్రీడల్లో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్, అధ్యక్షులు పోగుల సారంగపాణి, కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, 12మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కబడ్డీ అఫిషియల్స్ పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9441636095 / 8919073358/ 9010255898 నంబర్లను సంప్రదించాలన్నారు.

### వన దేవతలను దర్శించుకున్న మాజీ మండల అధ్యక్షులు

చిల్పూర్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ బీఆర్ఎస్ చిల్పూర్ మండల మాజీ మండల అధ్యక్షులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులతో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను అత్యంత వైభవంగా ఎత్తుబంగారం సమర్పించి మొక్కులు అప్పగించారు. ఈసందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ అందరు అమ్మవారి దీవెనెలతో సంతోషంగా ఉండాలని రైతులకు అమ్మవారి దీవెనలు ఉండాలని కోరారు.

# కళ్యాణానికి ముస్తాబైన గోపయ్య సమేత తిరుపతమ్మ తల్లి

**-నేడు వైభవంగా జరుగనున్న గోపయ్య సమేత తిరుపతమ్మ కళ్యాణం**

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:



శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీతిరుమలేశుని దివ్య తేజోరూపిని, జగన్మాత స్వరూపిని గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతాంబ కళ్యాణం మండల కేంద్రంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో శనివారం రాత్రి 7.30గం.లకు వైభవంగా కన్నుల పండువగా జరుగనుంది. మండల కేంద్రంలోని తెలంగాణ పవిత్ర ముని పాఖాల యేటి తీరమున కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా నెరసిన ప్రత్యక్ష కలియుగ జగన్మాత, శ్రీత్రిమాతా శక్తి స్వరూపిని, దివ్య ఆద్యాత్మిక ప్రభోదిని, యోగాగ్నిపునీత, విశ్వశాంతి కళ్యాణ కుంకుమశోభితురాలు గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం మాఘ శుద్ధ పౌర్ణమి నాడు ప్రతియేటా జరుపడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అర్చకులు శీలంశెట్టి రామభద్రయ్య పండితులు తెలిపారు. యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతేతత్రదేవతా ఎచ్చట స్త్రీలు పూజించి గౌరవించబడుతారో అచ్చట దేవతలు సంచరిస్తు కొలువుంటారని అట్టి ఆర్యోక్తికి నిలయమైన మన భారతావని వేదభూమి,కర్మభూమి 17వ శతాబ్దిలో శ్రీరాజావాసిరెడ్డి జగ్గభూపాలుడు కృష్ణామండలమును పాలించు కాలమున జరిగిన దివ్య చరిత్ర. గోపినేనిపాలెం, అనిగండ్లపాడు గ్రామంలో గలశ్రీకొల్లా శివరామయ్య రంగమాంబ పుణ్యదంపతు నోముల పంటగా అవతరించి పెదకంచి పురక్షేత్రముందుల గల శ్రీకాకాని కృష్ణయ్య వెంకమాంబ పుణ్యదంపతుల పుత్రుడు కారణజన్యుడైన శ్రీగోపయ్యస్వామినిపతిదేవునిగా పొందిన సౌభాగ్యవతి శ్రీతిరుపతాంబ పుట్టినింటికి, మెట్టినింటికిగాక ఈపుడమికే అష్టఐశ్వర్యములు, ప్రత్యక్షముగా ఖ్యాతిని కలిగించి ఆదిభౌతిక, ఆదివైధిక, ఆద్యాత్మికానందమును ప్రత్యక్షముగా సర్వజనులకు అందించిన నారి శిరోమణి శ్రీలక్ష్మీ తిరుపతాంబ. ఆదర్శ గృహిణిగా, ఆదర్శ పురంధ్రిగా, ఉత్తమ పతివ్రతామ్మ తల్లిగా సకల కష్టములు భరించిన ధరిత్రీమాతగా, ధర్మదేవతగా, వేదమాతగా, ప్రత్యక్షదైవంగా పురప్రజలచే పూజలంది కీర్తి ంపబడిన అవతారమూర్తి గోపయ్య సమేత శ్రీలక్ష్మీతిరుపతమ్మ ముని పాఖాల యేటి ఒడ్డున కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసి పూజలందుకుంటుంది. మాఘశుద్ధ పౌర్ణమి నాటి అస్తమ సూర్యునిలో గోపయ్య స్వామిని, నాడు ఉదయించు నిండు చంద్రునితో తమనుప్రత్యక్షముగా అచంద్రతారార్కముగా ధరించితరించి, ఈపవిత్ర మునియేటి తీర్థమున స్నానాలు ఆచరించిభోనములు, తన నామస్మరణ చేసిన వారి పాపములు పోగొట్టి పవిత్రులను చేయుదని ఆశీర్వదించారని అర్చకులు తెలిపారు. శ్రీతిరుపతమ్మ ఆలయంలో వైభవంగా నిర్వహించనున్న శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్యస్వాముల కళ్యాణ మహోత్సవము తిరునాళ్ళ మహోత్సవంను కనులార తిలకించి దర్శించుకొని అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని కోరారు.

## ముంగి రమేష్ ఆశయాల బాటలో నడవాలి

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:

వ్యవసాయ కార్మిక, ప్రజాసమస్యల పరిష్కారంలో అలుపెరగని పోరాటాలు చేసి మద్దివంచ గ్రామశాఖ సిపిఐ మాజికార్యదర్శి ముంగి రమేష్ ఆశయాల భాటలో నడవాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ కార్యకర్తలకు సూచించారు. ముంగి రమేష్ 8వ వర్థంతి సందర్భంగా మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన వర్థంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన స్తూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు రమేష్ మరణం పార్టికి తీరని లోటని, గ్రామప్రజల సమస్యల పరిష్కారం కోసం, పార్టి బలోపేతానికి చేసిన కృషి సేవలు మరువలేనివన్నారు. పార్టి బలోపేతానికి ప్రతి కార్యకర్త విధిగా ముందుండి పనిచేసినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన కుటుంబానికి పార్టి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, శాఖ సహాయ కార్యదర్శి దూపాటి జనార్ధన్, కట్టెబోయిన భిక్షమయ్య, ఇల్లుటూరి వెంకన్న, దరావత్ వీరన్న,భీముడు, కట్టెబోయిన పిచ్చయ్య, పల్లారపు భిక్షం, రాగం సత్యం, రాగంరాము, గుగులోత్ సకృ, పొన్నం వెంకన్న, ముంగిసాయి, ప్రవీణ్, సయ్యద్ సర్వర్, దాదెమియా, వెంకన్న, తదితరులున్నారు.

## ఆటోడ్రైవర్‌ను అభినందించిన ఎస్సై

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్ల:



రహదారిపై దొరికిన విలువైన సెల్‌ఫోన్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందజేసిని ఆటోడ్రైవర్ నిజాయితిని మెచ్చుకుని గార్ల ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ అభినందించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ నేరడ అచ్యూత్‌కుమార్ ఆటోలో మహబూబాబాద్ వెళ్ళి గార్లకు తిరిగి వస్తున్న క్రమంలో బయ్యారం సమీపంలోని పాఖాలేటి దిగువ మార్గం రహదారిపై విలువైన ఐఫోన్ కనిపించింది. అట్టి దొరికిన సెల్‌ఫోన్‌ను గార్ల ఫోలీస్‌స్టేషన్‌లోఅందజేశారని, దొరికిన విలువైన ఐఫోన్‌ను తనవద్ద ఉంచుకోక పోగొట్టుకున్న వ్యక్తికి సంబందించిన విలువైన సమాచారం ఫోన్‌లో స్థిరపరిచి ఉంటాడని గమనించిన ఆటో డ్రైవర్ ఆశపడక స్టేషన్‌లో అప్పచెప్పి తన నిజాయితిని చాటుకున్నందుకు డ్రైవర్‌ను అచ్యూత్‌ను అభినందించారు. విచారణ చేపట్టి సెల్‌ఫోన్‌ను సంబందిత యజమానికి ందజేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి నేతృత్వంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులపై అనుసరిస్తున్న కర్కశ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలో ఎంసిపిఐ(యు) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేట్టడం జరిగింది.ఓంకార్ విగ్రహం సెంటర్లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ రైతుల నడ్డి విరిచే నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని,రైతులు చేస్తున్నటువంటి పోరాటంలో భాగంగా అన్ని పంటలకు గిట్టుబాటు ధర చట్టం తేవాలనాన్నారు.కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం 5 పంటలకే గిట్టుబాటు ధర చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందనీ,ఇది రైతులకు మేలు కలిగించే అంశం కాదన్నారు.రైతు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో ఉద్యమాలు చేస్తున్న రైతులపై కర్కశంగా వ్యవహరించి యువ రైతు శుభకరన్ సింగ్‌ను పొట్టన పెట్టుకోవడం, నరేంద్ర మోడీకి రైతులపై ఉన్న ప్రేమ తెలియజేస్తుందన్నారు.ఢిల్లీ రైతు ఉద్యమ సమయంలో పార్లమెంట్ సాక్షిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు.రైతు నల్ల చట్టాలను రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా కిసాన్ ఫెడరేషన్(ఏఐకెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు, ఎంసీపీఐయూ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్, రైతు సంఘం జిల్లా నాయకులు నాగేల్లి కొమురయ్య, ఏఐఎఫ్‌డిడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల రాగసుధ, ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్, డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, విద్యార్థి సవఘం గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కలకోట్ల యాదగిరి, కంకణాల మల్లికార్జున్, కర్నే సాంబయ్య, గణిపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను దుమ్ముగూడెం పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. చర్ల మండలం నుండి దుమ్ముగూడెం మండలం నల్లబెల్లి గ్రామం వైపు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌పై తరలిస్తుండగా దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టుకున్నారు. ఏటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మద్దిమేడారం జాతరలో కొనసాగుతున్న భక్తుల సందడి

**-మొక్కులు సమర్పించుకుంటున్న భక్తులు**

**-నేడు మద్దిమేడారం హుండీల లెక్కింపు**

**-టేకుల మేడారంలో సైతం భక్తుల సందడి**

**-నేడు సమ్మక్క సారలమ్మల వన ప్రవేశం**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

తెలంగాణ ఆరాధ్య పండగ గిరిజన



కుంభమేళా అతిపెద్ద గిరిజన జాతర అయినటువంటి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లె గ్రామశివారు మద్దిమేడారం జాతరతో పాటు గోవిందాపూర్ శివారు టేకులమేడారం జాతరలో భక్తుల తాకిడి కొనసాగుతూనే ఉంది. శివశక్తుల పూనకాలు, డప్పు చప్పుల్లు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో గిరిజన జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది.



ఓపక్క భక్తుల మొక్కుల సమర్పణ, మరో పక్క వన దేవతలకు తలనీలాల సమర్పణ అంగరంగ వైభవంగా కొనసాగింది. పరిసర గ్రామాల ప్రజలు, ఇతర జిల్లాల భక్తులతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ మొక్కులను అమ్మవార్లకు సమర్పించుకున్నారు. అమ్మవారికి ఇష్టమైన(బంగారం), బెల్లం ముద్దలు భక్తులు ప్రసాదంగా వనదేవతలకు సమర్పించారు. వనదేవతలైన సమ్మక్క సారక్క జాతరలో అన్ని శాఖల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడంతో భక్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు జాతరల చుట్టు ఆయా దుకాణాల



సముదాయాలు భక్తులను ఆకర్షించాయి. రాత్రి వేళ విద్యుత్ దీపాల అలంకరణతో జాతర ప్రాంగణం అంగరంగ వైభవంగా కనిపించింది.

**నేడు సమ్మక్క సారలమ్మల వన ప్రవేశం....**

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం ప్రపంచ గిరిజన జాతరలో భాగమైన సమ్మక్క, సారలమ్మల జాతర శనివారంతో అనగా నేటితో ముగియడంతో కోరుకున్న వారికి కొంగు బంగారమై నిలిచిన వరాలు ఇచ్చే తల్లులైన సమ్మక్క సారలమ్మలు వన ప్రవేశం చేయనున్నట్లు మద్దిమేడారం టేకుల మేడారం జాతర పూజారులు పేర్కొన్నారు. అనంతరం అమ్మవారం కాంచన కడువలు, వరాల కుండలను ఊరేగింపుగా తీసుకెళ్లి జాతర ప్రాంగణంలో ఉన్న పుట్ట దగ్గర సమర్పించినట్లు జాతర ఘట్టం ముగుస్తుందని వారు తెలిపారు.

తిరుగువారం మారునైవేద్యం సమర్పణతో పూర్తిగా మేడారం జాతర పూర్తిగా ముగుస్తుందని వారు తెలియజేశారు. మద్దిమేడారం టేకుల మేడారం జాతరలోని సమీప అడవుల చెట్ల క్రింద భక్తులు గుడారాలు వేసుకొని గత రెండు రోజులుగా ఇక్కడే బస చేసి అమ్మవారిని తరుచు దర్శించుకుంటూ పునీతులమయ్యామని పరవశించి పోయామని భక్తులు పేర్కొన్నారు. అమ్మవారి చల్లని దీవెనెలతో పాడిపంట చల్లగా ఉండి తమ కుటుంబాలకు ఎలాంటి కీడు బాదలు రాకుండా చూడు తల్లి అని కోరుకున్నట్లు ఆయా గ్రామాల భక్తులు పేర్కొన్నారు. మరికొంత మంది భక్తులు ఒడి బాలబియ్యం, కుడుకలతో, పసుపు కుంకుమలతో అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వన దేవతలకు సమర్పించారు.

**-నేడు మద్దిమేడారంలో హుండీల లెక్కింపు....**

గత నాలుగు రోజులుగా కొనసాగిన మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరలోని భక్తుల కోసం ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపు నేడు నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ జిల్లా అధికారి నందనం కవిత, మద్దిమేడారం జాతర



ఇంచార్జి బిక్షమాచారి పేర్కొన్నారు.

**-అన్నిశాఖల అధికారుల సహకారాలతో జాతరలు విజయవంతం....**

అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పాటు సహాయ సహకారాలతో మద్దిమేడారం టేకుల మేడారం జాతర దేవతలైన సమ్మక్క సారలమ్మల దేవతల ఆశీర్వాదంతో విజయవంతమైందని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, వైద్య సిబ్బంది జాతర ప్రాంగణంలోనే ఉంటూ వచ్చేభక్తులకు సహాయ సహకారాలు అందించారని ఆయన గుర్తు చేశారు. మద్దిమేడారం జాతర గాదె సుదర్శన్‌రెడ్డి పూజారులు దురిశెట్టి సమ్మయ్య సమ్మక్క దంపతులు, నాగరాజు హరికృష్ణ, సువర్ణ, టేకుల మేడారం జాతర చైర్మన్ ఆగబోయిన సదానందం, పూజారులు కుంజ స్వామి, వాసం తిరుపతమ్మ, నాగరాజు, పుష్ప సారమ్మ, నర్సయ్యలు భక్తులకు వివిధ శాఖల అధికారులకు జాతర విజయవంతం కావడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ సిఐ శ్రీనివాస్, పట్టణ సిఐ రాంచందర్ తహసీల్దార్ రాజేష్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, స్థానిక ఎస్ఐ నైనాల నగేష్, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం పోలీస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు జాతర కమిటీ సభ్యులు పాల్గొని శుక్రవారం అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు.

## ఆర్టీసీ ఐఎన్టీసీయూ-ఎస్‌డబ్ల్యూయూ

# రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా హనుమంతు నియామకంపట్ల హర్షం

*నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ టీఎస్ ఆర్టీసీ యూనియన్ ఐఎన్టీసీయూ-స్టాఫ్ అండ్ వర్కర్ యూనియన్(ఎస్‌డబ్ల్యూయూ)కు అతి ముఖ్యమైన పదవి రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా టీజేఎంయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్‌కు వరించడం పట్ల టీజేఎంయూ నర్సంపేట డిపో మాజీ సెక్రటరీ గొలనుకొండ వేణు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణు శుక్రవారం పాత్రికేయులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఆర్టీసీ టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జేఏసీ కన్వీనర్‌గా హనుమంతు ముదిరాజ్ వివిధ పదవులలో ఉంటూ యావత్ ఆర్టీసీ కార్మికుల ఆక్సిజన్ అయినటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం, కార్మికుల సంక్షేమం కోసం, ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘ సమస్యల కోసం నిరంతరం గత భారాస ప్రభుత్వంపై వీరోచితంగా పోరాటం చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తన పాత్రను నిర్వర్తించిన హనుమంతు ముదిరాజ్ చేసిన కృషిని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐఎన్టీసీయూ జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవరెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యూనియన్ ఐఎన్టీసీయూ-(ఎస్‌డబ్ల్యూయూ)కి హనుమంతు ముదిరాజ్‌ను రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా నియమించడం పట్ల వేణు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐఎన్టీసీయూ(ఎస్‌డబ్ల్యూయూ) యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ హోదాలో హనుమంతు ముదిరాజ్ వన్నె తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విలీనం సంపూర్ణం



కోసం, ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయుటకు కృషి చేయడానికే టీజేఎం యూను ఎస్‌డబ్ల్యూయూలో విలీనం చేయడం జరిగిందన్నారు. హనుమంతు ఆర్టీసీ కార్మికులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వారధిగా ఉండి కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీలను, పెండింగ్ బకాయిలను ఇతరత్ర తదితర సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతారని వేణు అన్నారు. కావున ఆర్టీసీలోనున్న అన్ని యూనియన్‌లలోనున్న ప్రతి ఒక కార్మికుడు కూడా అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధమైన ఐఎన్టీసీయూ-ఎస్‌డబ్ల్యూయూనియన్‌లో చేరి యూనియన్‌ను బలోపేతం చేయవలసిందిగా వేణు కోరారు.

## నర్సంపేట వార్త

## ప్రత్యేక అలంకరణతో పరమశివుడు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



మాఘశుద్ధ చతుర్ధశి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో తామర కమలాలతో కల్వ శివునిగా దేవాలయ పూజారి శ్రీనివాస శర్మ ప్రత్యేక అలంకరణ పరమ శివునిగా చేశారు. శుక్రవారం భక్తులకు ఆ రాజరాజేశ్వరుడు కల్వ శివునిగా దర్శనమిచ్చాడు. అనంతరం సకల దేవతామూర్తులకు దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. మార్చి 8న జరిగే మహాశివరాత్రి పర్వదినం కోసం దేవాలయ ధర్మకర్తలు, శాశ్వత రాజ పోషకులు, దేవాలయ కమిటీ, ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## గిట్టుబాటు ధర కల్పించడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక మద్దతు ధర కల్పించాలని డిల్లీలో ధర్నా చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులను నిరసిస్తూ మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం నల్లబ్యాడ్జీలతో రైతు సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి మాట్లాడుతూ డిల్లీలో రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పోలీసుల కాల్పుల్లో శుభకరుణ్‌సింగ్ మరణించారన్నారు. రైతులపై పోలీసులు కాల్పులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల నాయకులు కోడెం రమేష్, నర్సింహస్వామి, రాజు, కొండబత్తుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల లక్ష్మీనారాయణ మృతి పార్టీకి తీరని లోటు

*నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



ఎంసిపి ఐయు నర్సంపేట డివిజన్ కమిటీ సభ్యుడు, సీనియర్ నాయకులు పిట్టల లక్ష్మీనారాయణ మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటు అని ఎంసిపిఐయు నేతలు అన్నారు. శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందిన నర్సంపేట మండలం, ఇటుకలపల్లి గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మీనారాయణ ఎంసిపిఐయు ఏర్పాటు నుండి కీలక భూమిక పోషించారని, ప్రజల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం, రైతుల కోసం, అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి విలువల కోసం తప్పకుండా, మడమ తిప్పకుండా, పార్టీ విలువల కోసం, ప్రజల వైపు నిలబడ్డారని కొనియాడారు. నర్సంపేట ప్రాంతంలో దివంగత మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో జరిగిన అనేక ప్రజా పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. లక్ష్మీనారాయణ మృతి వార్త తెలిసిన వెంటనే ఎంసిపిఐయు నాయకులు ఇటుకాలపల్లి గ్రామానికి వెళ్లి లక్ష్మీనారాయణ పార్థీవ దేహంపై ఎర్రని వస్త్రం కప్పి, పూలమాలవేసి నివాళ్లర్పించారు. లోఇ్మనారాయణ మృతదేహం వద్ద నివాళ్లర్పించిన వారిలో ఎంసిపిఐయు సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు, వంగాల రాగసుధ, నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజాసాహెబ్, నర్సంపేట మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, విద్యార్థి సంఘ నాయకులు జన్ను రమేష్, మార్త నాగరాజు, ఎంసిపిఐయు జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్, నల్లబెల్లి పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య, స్థానిక నాయకులు కొనకటి వీరస్వామి, సిపిఐఎంఎల్ నాయకులు ఈర్లపైడి తదితరులు పాల్గొన్నారు.

## శివలింగార్చన పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:



మణుగూరు మండలం జయశంకర్‌సార్ నగర్‌లోని శ్రీఅనంతసద్గుర ఆత్మభోదనామృత జ్ఞానపీఠం నందు శుక్రవారం మాగపౌర్ణమి సందర్భంగా పంచాక్షరీ ఏకనామభజన కార్యక్రమంలో భాగంగా శివలింగార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు, మల్లీడి లాలయ్య, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాధునికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:



మండలంలోని సాయినగర్ నందు శ్రీసాయిబాబా ఆలయంలో విగ్రహప్రతిష్ట 30వ సంవత్సరం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కాగడ హారతి, పాలాభిషేకం, పుష్పాలంకరణ, సాయిచాలీసా పారాయణం, పల్లకి సేవా తదితర పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:



మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని ఫిష్‌మార్కెట్ ఏరియాలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.2వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరాహుస్సేన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని సాయిబాబా ఆలయంలో 30వ వార్షికోతనసవం సందర్భంగా ఆలయం వద్ద వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరాహుస్సేన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి హరిహర క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని శ్రీహరిహర అయ్యప్పక్షేత్రంలో శుక్రవారం వార్షిక బ్రహ్మోత్సవాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ముందుగా ప్రాతఃకలా పూజా కార్యక్రమాలో ప్రారంభించి మంగళ ప్రదక్షిణ గణపతి పూజ, పుణ్యహవచనం, అంకురార్పణ, ధ్వజహరోహణం హోమలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, మహానైవేద్యం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

# సేవాలాల్ మహరాజ్ ఆశయాలను కొనసాగిద్దాం

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

సారపాక, ప్రభాతవార్త :

శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ముందుకు సాగాలని బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం సారపాక గాంధీనగర్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి భోగ్ -భండారో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహరాజ్ చరిత్ర గురించి సేవాలాల్ సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బానోత్ హుస్సేన్‌నాయక్ క్లుప్తంగా వివరించారు. సేవాలాల్ మహరాజ్ చిన్నతనం నుండి సేవాగుణ సంపణ్ణుడని, దేశవ్యాప్తంగా ఉన్న 10 కోట్ల బంజారాలు ప్రతి ఏటా ఫిబ్రవరి 15 నుండి ఫిబ్రవరి 28 వరకు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. అనంతరం అతిధులు పాకాల దుర్గాప్రసాద్, కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ .. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం



అధికారికంగా నిర్వహించడం, అదే రోజు సెలవు దినంగా ప్రకటిస్తూ అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, ఒక బంజారా జాతిలో సామాన్యుడిగా పుట్టి అసామాన్యుడిగా ఎలా ఎదగాలో ఆచరించి అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. సేవాలాల్ మహరాజ్ ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని, ఆయన చేసిన ఆనాటి ఉద్యమ ఫలాలే ఈనాటి అబివృద్ధికి బాటలు వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిదులు గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, సానికొమ్ము శంకర్‌రెడ్డి, దుగ్గెంపూడి క్రిష్ణరెడ్డి, ముర్వ వెంకటేశ్వరరావు (లడ్డా), మాజీ ఉప సర్పంచ్ పేరాల శ్రీను, తండా నాయక్, బీ.కిషన్‌నాయక్, బీ.భావ్‌సింగ్‌నాయక్, కార్భారి యల్.రాజు, మాజీ ఎంపీటీసీ బీ.భీమ్లానాయక్, గ్రామపెద్దలు ఎం.రాంజీ, జే.భద్రు, బీ.హనుమా నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు ఏ.వెంకన్న, జీ.రాంబాబు, బీ.కృష్ణ కుమార్, ఏ.కిషన్, జీ.భీమ, బీ.చిరంజీవి, బీ.రాయుడు, ఏ.రఘు, బీ.బాలకృష్ణ, శేఖర్, హరి, హేమ్లు, రమేష్, కిషన్, హాథీరాం, వెంకటరమణ, బీ.బచ్చు, కార్తీక్, భద్రు, నరేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో ప్రగతి విద్యార్ధికి బహుమతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



గురువారం కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో 120 పాఠశాలలు పాల్గొనగా స్థానిక ప్రగతి విద్యానికేతన్ విద్యార్థి తూము శ్రేయాన్ ద్వితీయ బహుమతి గెలుచుకుని ప్రగతి స్కూల్ కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు. ఈ సందర్భంగా ఉదయం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి అభినందించారు. ప్రశ్నాపత్రం ఎలా వచ్చింది, ఎటువంటి ప్రశ్నలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ముందుగా రిజెనా కాన్వెంట్ పాల్వంచ, సారపాక ప్రగతి స్కూల్ రెండు ప్రథమ స్థానంలో ఉండగా తరువాత నిర్వహించిన పరీక్షలో ప్రగతి స్కూల్ విద్యార్థి ద్వితీయ బహుమతి గెలుచుకున్నదని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి గవర్నమెంట్ వారు నిర్వహించే ప్రతి టాలెంట్ టెస్టులో పాల్గొనాలని, ఇటీవల జరిగిన సైన్స్ ఫెయిర్‌లో కూడా మన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి వెళ్ళారని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి మీరు చదివిన పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు, అలాగే మీ ఊరికి మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు స్వాతి, బయోలజీ ఉపాధ్యాయురాలు నాగమణిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు: తహసిల్దార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, క్రిమినల్ కేసులు ఉంటాయని బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుండి అక్రమ ఇసుక రవాణా చేసిన స్టాక్ పాయింట్‌లు పెట్టిన సీజ్ చేసి కేసు నమోదు చేయనున్నట్లుగా పేర్కొన్నారు. అనధికారికంగా ఉన్నటువంటి అక్రమ ఇసుక ర్యాంపులను త్వరలోనే అరికడతామని, తగిన చర్యలు తీసుకుంటామని, ఇసుక రవాణా చేసే వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలతో పాటు అధిక మొత్తంలో ఫైన్ కూడా విధించనున్నట్లు పేర్కొన్నారు. సామాన్యులకు అందుబాటులో ఇసుకను అందించేందుకు తగిన చర్యలు చేపట్టినట్టుగా పేర్కొన్నారు.



# కామ్రేడ్ పారెల్లి జానయ్య మృతికి సీపీయం నివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ పారెల్లి జానయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతదేహంపై పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ జానయ్యకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ .. కామ్రేడ్ జానయ్య మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని అన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి పార్టీ సీనియర్ నాయకులు బీబీజీ తిలక్, జీఎస్ శంకర్‌రావు,



జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బీ.వెంకట్‌రెడ్డి, బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, నాదెళ్ళ లీలావతి, నాయకులు పట్టణ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు జ్యోతి, లక్ష్మణ్, కోరాడ శ్రీనివాస్, నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్క మాధవరావు, కొత్త కాలనీ పార్టీ శాఖ సభ్యులు ఉన్నారు.

**-సంతాపం ప్రకటించిన రాష్ట్ర, జిల్లా నాయకులు**

కామ్రేడ్ జానయ్య మృతి పట్ల పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, డా.మిడియం బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, అన్నవరపు కనకయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, కే.బ్రహ్మాచారి, కారం పుల్లయ్యలు, సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రపంచాన్ని చూడకముందే గర్భంలోనే అనంతలోకాలకు

-గర్భంలోనే పిండాన్ని నలిపేస్తున్న వైద్యులు
-డబ్బుకు కక్కుర్తిపడి పాపపు పనులకు పాల్పడుతున్న వైనం
-మానుకోట మున్సిపాలిటి పరిధిలోని సంఘటన
వైద్యరంగానికే మచ్చలాంటిది
-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అబార్షన్‌ల తతంగం

మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త

శిశువు ప్రపంచానికి చూడకముందే పిండంగా మారిన దశలోనే వైద్యులు పిండాన్ని ముక్కలు చేస్తున్నారు. డబ్బుక్కు కుక్కుర్తిపడి పాపపు పనులు చేస్తూ మానుకోటలోని కొంతమంది వైద్యులు వైద్యరంగానికి మాయని మచ్చలా మారిపోయారు. దేవుని తర్వాత దేవునిలా భావించే వైద్యారంగాన్ని కొంతమంది నీచపు వైద్యులు తమ విలాసాల కోసం, డబ్బే అంతా అని భావించే వైద్యులు మానుకోట మున్సిపాలిటి పరిధిలోని పలు ఆసుపత్రుల్లో ఈ తతంగం నిత్యం జరుగుతూనే ఉంది. అయితే ఈ నెల మొదటి వారంలో ఒ ప్రముఖ ఆసుపత్రిలో ఒకేరోజు రెండు,మూడు ఆభార్షన్‌లు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఇది ఇలా ఉంటే గర్భం వచ్చిన తర్వాత నెలలు పెరిగే కొద్ది వైద్యుల రేటు మారుతుంది. జిల్లాలో వివిధ మండలాల్లో కూడా ఈ తతంగం జరుగుతుందని సమాచారం. అబార్షన్‌లకు



పాల్పడ్డ వైద్యులు జైలుకు వెళ్లిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. అయినా వైద్యుల తీరు మారడం లేదు. ప్రభుత్వం ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి లింగ నిర్ధారణ చేయడం నేరం అంటూ చెబుతున్నప్పటికీ నిత్యం అనేక సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. గుడికి వెళ్లి దైవానికి దండం పెట్టినట్లు ఆసుపత్రికి దేవాలయంగా భావించి వైద్యున్ని దేవునితో సమానంగా చూస్తున్న ఈ సమాజంలో కొంతమంది వైద్యులు ఆ పదానికి అర్థం లేకుండా చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి సదరు వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం కోరారు. శుక్రవారం సంఘం కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగ విరమణ పొందాక ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్‌ల రూపంలో దాచుకున్న డబ్బులు తిరిగి పొందడానికి రెండు సంవత్సరాలు ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావోస్తున్నా ఉపాధ్యాయుల ఆవేదనను ఎవరు అర్థంచేసుకోవడం లేదన్నారు. సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్, బలాష్టి రమేష్, నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సరిరామ్, రఫిక్, శ్రీనివాస్, బాలచందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బార్భర్స్ నేషన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:

కాజీపేటలో నియర్ కడిపికొండ బ్రిడ్జి దగ్గర ఇర్ఫాన్ ఏర్పాటు చేసిన బార్భర్స్ నేషన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, కాంటెస్ట్ కార్పొరేటర్ రాజారపు స్వామి, బైర్ లింగమూర్తి, కుర్ల మోహన్, రమేష్, రావుల విద్యాసాగర్, గంగుల రాజిరెడ్డి, రబ్బాని, సురేందర్, విక్రాంత్, విజయ్, చింటూ అశోక్, వంశీ మాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

మరిపెడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త

పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేసి కనీస వేతనంగా రూ.600చొప్పున ఇవ్వాలని సంఘం మండల కార్యదర్శి మధుసూదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గిరిపురం గ్రామంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటా తిరిగి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు, సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలన్నారు. గత పది సంవత్సరాలుగా మార్పు చేయలేదని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర సరకుల ధరలు విపరీతంగా పెరిగాయని వాటిని కొని తినలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారన్నారు. వ్యవసాయ కార్మికు యోగక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఉప్పలయ్య, మధర్, రేణుక, వెంకటమ్మ, సాయమ్మ, లచ్చమ్మ, విజయ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధుల్లో కీలకపాత్ర సెక్టోరియల్ అధికారులదే

మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణ విధుల్లో సెక్టోరియల్ అధికారులదే కీలకపాత్ర ఉంటుందని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి రాండమైజేషన్ నియోజకవర్గస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, రెండవ రాండమైజేషన్ ఎన్నికల పరిశీలకులు అధ్యక్షతన ఏ నియోజకవర్గానికి ఏ ఈవీఎంలను కేటాయింపు చేయడం జరుగుతుందో తద్వారా తెలుస్తుందన్నారు. రూటు వారిగా అధికారులు ప్రొసిడింగ్, సహాయ ప్రొసిడింగ్ అధికారులు ఇతర పోలింగ్ అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందన్నారు. కంట్రోలింగ్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్‌ల కేటాయింపులు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలన్ని సెక్టోరియల్ అధికారులు పరిశీలిస్తూనే



ఉండాలన్నారు. పోలింగ్ నిర్వహణ అనంతరం ఈవీఎం రిసెప్షన్ సెంటర్‌కు చేరేవరకు వెంట ఉండాలని అనంతరం స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచేవరకు సెక్టోరియల్ అధికారుల విధులు ఉంటాయన్నారు. టెండర్ ఓటు, టెస్ట్ ఓటుపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారులు డిఎల్‌ఎంటిలు రాములు, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### -పోలీస్ అధికారులు విధులపై అవగాహన పొందాలి:

ఎన్నికల్లో పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది విధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 16పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిగా సిద్దంగా ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూంల నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి పంపిణీ పోలింగ్ కేంద్రాల తరలింపు భద్రతతో కూడిన అంశాలుగా పేర్కొన్నారు. అధనపు ఎస్పి చెన్నయ్య మాట్లాడుతూ చెక్‌పోస్టులలో సిబ్బంది తప్పనిసరిగా విధులలో ఉండాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు రికార్డు చేయబడుతాయని ఎన్నికల అధికారులకు సహకరించాలన్నారు. టీంవర్క్‌గా పనిచేసి సమన్వయంతో ఎన్నికలు నిర్వహించా లన్నారు. ఈ సమావేశంలో సిఐలు సత్యానారాయణ, సంజీవ్, ఎస్సైలు రియాజ్‌పాషా, ఝాన్సీ, డిఎల్‌ఎంటిలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అర్హతగల వారందరు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త



18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని డిఆర్‌డిఓ పురుషోత్తం అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు నమోదు చేసుకోవడమే కాకుండా వచ్చిన ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటుహక్కు ప్రతి పౌరుని బాధ్యత అని ఓటర్లు ఓటుహక్కు దుర్వినియోగం చేయకుండా ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లా ఓటింగ్‌శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని, మొబైల్ ద్వారా అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు డిఆర్‌డిఓ సురేష్, యంపిడిఓ రవికుమార్, చిప్ప ఉపేందర్, శ్రీధర్, మేనేజర్, డియంసి విజయ, మెప్మా, డియంసి ఆర్‌పిలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై దాడులు ఆపాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త




రైతులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడులను ఆపాలని ఆల్ హమాలి సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్రబలగాల దాడుల్లో రైతు మరణించడంపై సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతువ్యతిరేక చట్టాలను తీసుకరావడం జరిగిందని, స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా చేయడం జరిగిందని వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. చర్చలకు పిలిచి రైతులను, కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వెంటనే పోలీసుల దాడుల్లో మరణించిన రైతులకు నష్టపరిహారం అందజేసి రైతుల డిమాండ్‌లను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బక్కుల వెంకన్న, రవి, శ్రీను, హేమ, వెంకన్న, లక్ష్మణ్, లాలు, సేవియా, నవీన్, రాజు, విజయ్, జనార్ధన్‌చారి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారలమ్మను దర్శించుకున్న మానుకోట ఎమ్మెల్యే దంపతులు

మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త



ప్రపంచ ప్రసిద్దిగాంచిన మేడారం జాతరలో శ్రీ సమ్మక్క సారలమ్మను మహబూబా బాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ సతీసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతరకు రానున్న నేపథ్యంలో ఎమ్మెల్యే హాజరై తల్లికి మొక్కులు చెల్లించారు.

# బిజేపి మానుకోట సంకల్ప యాత్రకు తరలిరండి



ఇనుగుర్తి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

జిల్లా కేంద్రం మానుకోటలో బిజేపి తలపెట్టిన విజయ సంకల్ప యాత్రలో బాగంగా ఈ నెల 28న నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయడానికి మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు విచ్చేసి విజయవంతం చేయాలని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు సంబందిత యాత్రకు సంబందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజేందర్, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సతీష్, ప్రభాకర్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనులను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దవంగర, ఫిబ్రవరి23, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈజీఎస్ పనులను ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామి పనులను, నర్సరీను పరిశీలించారు. ప్రతి కుటుంబం వందరోజులు పని పూర్తిచేయాలని, ఎండ తీవ్రత తగలకుండా సకాలంలో వచ్చి కొలతల ప్రకారం పని పూర్తి చేసుకొని పోవాలని కూలీలకు తగు సూచనలు చేశారు. పని ప్రదేశంలో నీడకు షెడ్, నీటి సౌకర్యం కల్పించాలని కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీలో రికార్డులను, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ సుధగాని యాకయ్య, పంచాయతీ కార్యదర్శి మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, మేట్లు రామ్మూర్తి, అనిల్‌లు ఉన్నారు.

## రైతులపై మోడీ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నాం

### ఏఐకెఎంఎస్




నెల్లికుదురు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రైతుల సమస్యలపై పంజాబ్, హార్యానా సరిహద్దుల్లో బటిండా జిల్లా ఖనౌరీ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతాంగంపై బిజేపి నాయకత్వం కేంద్రం, హార్యానా రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పోలీసులు రైతులపై రబ్బర్ బుల్లెట్లతో, టియర్‌గ్యాస్‌తో జరిపిన విచ్చలవిడి కాల్పుల్లో అనేక మంది రైతులు గాయపడ్డారని రైతులపై మోడీ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నామని ఏఐకెఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రెండు సంవత్సరాల క్రితమే రైతుల డిమాండ్లను పరిష్కరిస్తామని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చినా ఇప్పటికి అమలు చేయకుండా చర్చల పేరుతో ప్రభుత్వం మభ్యపెడ్తుందని ఈ విధానం మార్చుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు ఇరుగు నాగన్న, అశోద యాకుబ్, రామచంద్రు, రామయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు చిన్న మేడారం గద్దెల వద్ద బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు

రాజాపేట, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :



రాజాపేట మండలం చల్లూరు యాదాద్రి మేడారం, చిన్న మేడారం సమ్మక్క సారలమ్మను శుక్రవారం బీజేపీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద పూజలు చేయగా నిర్వాహకులు సత్కరించారు. సమ్మక్క సారలమ్మలు జగజ్జనులనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజాపేట ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు, రాజాపేట మండల పార్టీ అధ్యక్షుడు కాయతి బాల్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మాధురి చంద్ర, బింగి శ్రీనివాసులు, శంకర్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్‌గా ధారావత్ సురేష్ నాయక్ నియామకం

తుర్కపల్లి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :



ఆలేరు నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్‌గా తుర్కపల్లి మండలం మోతిరాంతండా గ్రామపంచాయతీకి చెందిన దారావత్ సురేష్ నాయక్‌ను నియమిస్తూ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా తన నియామకానికి సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు తేజవత్ బెల్లయ్య నాయక్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల ఎస్టీ అధ్యక్షుటు పట్టు నాయక్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫోస్కో కేసు నమోదు

వలిగొండ, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :

వలిగొండ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫోస్కో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బండారి రాజు, అధే గ్రామానికి చెందిన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అపహరించుకోనిపోయాడు. పోలీసులు బాలిక కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించగా జనగామ జిల్లా, ఎర్రగొల్లపాడు గ్రామంలో పట్టుకోని వలిగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి, ప్రోటెక్షన్ ఆఫ్ సెక్స్‌వల్ ఆపేన్స్ కేసు(ఫోక్సో) నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపడం జరిగినట్లు ఆయన తెలిపారు.



# తొర్రూరు వార్త

## ఎస్టీసెల్ మండల అధ్యక్షులుగా గుగులోతు శ్రీను

నెల్లికుదురు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ మండల ఎస్టీసెల్ అధ్యక్షులుగా మండలంలోని నల్లగుట్టతండాకు చెందిన గుగులోతు శ్రీనునాయక్‌ను నియమించినట్లు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ..... జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి మండల అధ్యక్షునిగా శ్రీనును నియామకం చేయగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని జిల్లా పార్టీ కార్యవర్గంతో కలిసి అందచేశారని తెలిపారు. అనంతరం శ్రీనునాయక్ మాట్లాడుతూ...తన నియమకానికి సహాకరించిన ఆదివాసి జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్, ఎ ్టీసెల్ జిల్లా అధ్యక్షులు రవినాయక్, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పిఏసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్, గుగులోతు సురేష్, రాజులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతురాలు ఎమ్మెల్యే లాస్య నందితకు నివాళ్ళు

### మాలమహానాడు

నెల్లికుదురు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త




సికింద్రాబాద్ కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే కి.శే సాయన్న కుమార్తే మృతురాలు ప్రస్తుత ఎమ్మెల్యే లాస్య నందితకు జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో స్ధానిక అంబేడ్కర్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మాలమహానాడు పోలిట్ బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ మాట్లాడుతూ....మృతురాలు లాస్య నందిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విదాలుగా సహకరించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఏకగ్రీవంగా ఎమ్మెల్యే పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, అశోద యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల దర్శనం కోసం భక్తుల

**వట్టెవాగు చింతలగట్టుకు పోటెత్తిన జనం**
**వనదేవతలకు పూజారుల బోనాలు**
**వనం నిండా ఎక్కడ చూసిన జనమే**
**గబ్బిలాలమడుగు వద్ద భక్తుల తాకిడి**
**తల్లులకు చీరెసారె సమర్పించిన జెడ్పీటీసి**





*గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం భారీ సంఖ్యలో బారులు తీరారు. మూడు రోజులుగా కొనసాగుతున్న సమ్మక్క, సారాలమ్మ జాతరకు భక్తులు పోటెత్తడంతో మండలంలోని వట్టెవాగు చింతలగట్టు జాతర ప్రాంగణం జనారణ్యంగా మారిపోయింది. ఈనెల 21న జాతర ప్రారంభం కాగా తొలిరోజు సారాలమ్మ తల్లితో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ, జంపన్న దేవతలు గద్దెలకు చేరుకోగా ఆ తెల్లవారి రాత్రి 8 గంటలకు సమ్మక్క తల్లి భక్తుల కేరింతల నడుమ గద్దెకు చేరుకుంది. జాతర సాంప్రదాయం ప్రకారం ప్రధాన పూజారి దారం సిద్దు, జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్యల ఆధ్వర్యంలో పూజారులు, వడ్డెలు వనదేవతలకు చేయాల్సిన అన్ని వేడుకలు నిర్వహించారు. వన దేవతలందరూ గద్దెలపై కొలువు తీరిన వేళ వివిధ ప్రాంతాల నుండి పెద్దెత్తున తరలివచ్చిన భక్తులు దేవతలను దర్శించుకొని టెంకాయలు కొట్టారు. భక్తితో బంగారం సమర్పించారు. పిల్లాపాప, ముసలి తేడా లేకుండా తల్లుల ముందు మోకరిల్లి తమను చల్లంగా చూడాలంటూ మొక్కుకున్నారు. జాతర ప్రాంగణం పరిసర ప్రాంతమంతా చెట్టుకో



కుటుంబంగా భక్తులు స్థావరాలు ఏర్పాటు చేసుకొని తల్లులకు సమర్పించిన యాటపోతులు, కోళ్ల మాంసాలతో వంటావార్పు చేసుకొని విందారగించారు. ఈ మూడు రోజులు జాతరలో గద్దెలపై ఉన్న దేవతలను లక్షల సంఖ్యలో భక్తులు దర్శించుకొని ఉంటారని అంచనా వేస్తున్నారు. మామూలుగా దేవతలను దర్శించుకొని వెంటనే వెళ్లేవారు, పొద్దంతా ఉండి వంటలు చేసుకొని తిని వెళ్లేవారే కాకుండా జాతర ప్రాంగణం పరిసరాల్లో రాత్రులు కూడా గడిపిన భక్తులు ఉన్నారు. జాతర రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు, అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా బందోబస్తు నిర్వహించారు. వట్టెవాగు చింతలగట్టు జాతర గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఉండడంతో ఈమార్గంలో వెళ్లే వాహనాల రాకపోకలతో నాలుగు రోజులుగా రోడ్డు బిజీబిజీగా మారిపోయింది. పోలీసులు దగ్గరుండి ట్రాఫిక్‌ను నియాంత్రించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో జాతర ప్రాంగణంలో ఇబ్బందులు చోటు చేసుకోకుండా జనరేటర్ సాయంతో లైటింగ్ ఏర్పాటు చేసారు. ఎంపి కవిత సాయంతో కొన్ని సోలార్ లైట్లు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మురళీనాయక్ సాయంతో ప్రాంగణంలో నీటి అవసరాల కోసం బోర్‌వెల్ ఏర్పాటు చేసారు. ఈ మూడు రోజలు జాతరలో మద్యం జోరుగా అమ్ముడుపోయింది. జాతర అదనుగా మద్యం దుకాణాలు పెట్టిన వారు అధిక ధరలకు మద్యాన్ని విక్రయించినట్లు భక్తులు ఆరోపించారు. ఇదిలా ఉండగా భక్తులు పెద్ద సంఖ్యలో వనదేవతలకు కోళ్లు, యాటలు సమర్పించుకున్నారు. ఏపూరు శివారులో నిర్వహిస్తున్న గబ్బిలాలమడుగు సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణం కూడా శుక్రవారం భక్తులతో నిండిపోయింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పాకాలవాగులో పవిత్ర స్నానమాచరించి గద్దెల వద్ద మోకరిల్లారు.

బోనాలు సమర్పించిన పూజారుల కుటుంబాలు....

వట్టెవాగు చింతలగట్టు జాతరలో, ఏపూరు గబ్బిలాలమడుగు జాతరలో శుక్రవారం పూజారుల కుటుంబాల ఆధ్వర్యంలో వనదేవతలకు బోనాలు సమర్పించారు. పూజారుల కుటుంబాలు భక్తి ప్రపత్తుల మధ్య తయారు చేసిన నైవేద్యాన్ని వనదేవతలకు బోనాల రూపంలో సమర్పించారు. తుడుం మోతలు, శివసత్తుల నృత్యాలు, కేరింతల మధ్య బోనాలతో ఊరేగింపు నిర్వహించి గద్దెల వరకు తరలించారు. గద్దెల వద్ద పూజారుల ఆధ్వర్యంలో జాతర సాంప్రదాయ రీతిలో వనదేవతలకు బోనాలు ముట్టజెప్పారు. ఇదిలా ఉండగా వట్టెవాగు చింతలగట్టు జాతరను జెడ్పీటీసి గుగులోతు సుచిత్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వనదేవతలను దర్శించుకొని చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు విచ్చేసిన జెడ్పీటీసిని పూజారులు స్వాగతించారు.

నేడు దేవతల వనప్రవేశం...

శుక్రవారం వనదేవతలను భక్తులు దర్శించుకున్న తర్వాత ఈనెల 24న వనదేవతలు తిరిగి వన ప్రవేశం చేయనున్నారు. వట్టెవాగు చింతలగట్టు, ఏపూరు గబ్బిలాలమడుగు జాతరలోని గద్దెలపైకి తరలించిన దేవతలు తిరిగి తమతమ యదాస్థానాలకు శనివారం పయనం కానున్నారు. జాతర సాంప్రదాయ రీతిలో పూజారులు వనదేవతలను సాగనంపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తారు. ఈ తంతుతో జాతర ప్రక్రియ ముగియనుంది. దీంతో ఈ రెండు జాతర ప్రాంగణాలు ఎప్పటిలాగే నిర్మానుష్యం కానున్నాయి.

# 5ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

పిల్లల ఆరోగ్యపరిరక్షణే లక్ష్యంగా మార్చి 3వ తేదినుండి మూడు రోజులపాటు నిర్వహించే పల్స్‌పోలియో కార్య క్రమం విజయవంతం చేయాలని మండల వైద్యాధి కారి డాక్టర్ పుష్పలత అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో వైద య సిబ్బంది,ఆశా,అంగన్‌వాడీలకు పల్స్‌పోలియోపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ మండలంలోని 5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించాలన్నారు. మార్చి 3న నిర్వహించే పల్స్‌పోలియో ద్వారా మొదటిరోజునే 90 శాతం పోలియో చుక్కలు వేసే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అనంతరం ఇంటింటికి వైద్యసిబ్బంది వెళ్లి మిగతా పిల్లలను గుర్తించి తదుపరి రెండురోజుల్లో వారికి ఇంటివద్దనే పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈసారి పోలియో కేంద్రాల సేవలు బస్టాండ్లలో, నిర్మాణాలు జరిగే అపార్ట్‌మెంట్లలో, సంచార జాతుల నివాస స్థలాలలో, ఇటుక బట్టీల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ వారి చిన్నారు లకు పోలియో చుక్కలు అక్కడే వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద మ్మ, రూట్ సూపర్‌వైజర్లు నూర్జహాన్ బేగం, సిహెచ్.పద్మ, గజకంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, వైద్యసిబ బ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ బ్బంది పాల్గొన్నారు.






# వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

**- ఎంపిపి గూడెపు శ్రీనివాస్**

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకొని కృషి చేస్తున్నట్లు ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలం దృషి ట్లో ఉంచుకొని మండల పరిషత్ నిధుల నుండి ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి బోరును ప్రారంభించినట్లు తెలిపారు. వేసవిలో నీటిఎద్దడి నివారించేందుకు అన్ని గ్రామాలలో అవసరం ఉన్నచోట బోర్లు ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో మండలంలోని అన్ని గ్రామాలలో ప్రగతి పనులు చేపట్ టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, రెక్కల ఆదినారాయణరెడ్డి, కలకండ జయరాజు, చిన్నప్ప, కార్యదర్శి గిరిజాకుమారి, నాగిరెడ్డి, శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కౌండిన్య గౌడ సంఘం యూత్ కన్వీనర్‌గా వినయ్‌గౌడ్



*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ కౌండిన్య గౌడ సంఘ యూత్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన కుక్కడపు వినయ్‌గౌడ్‌ను నియమిస్తూ కౌండిన్య గౌడ్ సంఘ జాతీయ అధ్యక్షులు కెఎల్ఎ న్.ప్రసాద్‌గౌడ్ శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కౌండిన్య గౌడ్ సంఘ జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్ .ప్రసా ద్‌గౌడ్‌కు, రాష్ట్ర కౌండిన్య సంఘ ఉపాధ్యక్షులు యాదగిరిగౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గౌడ సమస్యలపరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కాగా నియోజకవర్గ గౌడ యూత్ కన్వీనర్‌గా ఎన్నికైన వినయ్‌గౌడ్‌కు పలు యువజన నాయకులు, గౌడ పెద్దలు అభినందనలు తెలిపారు.

# సోమప్పలో కొబ్బరికాయల వేలంపాట రూ.98 వేలు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం సోమారం గ్రామపంచాయితీ పరిధిలోని భృగుమాలిక సోమేశ్వర దేవస్థానంలో మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా కొబ బ్బరికా యలుఅమ్ము కొనుటకు శు క్రవారం నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.98 వేలకు పల్ల నాగే శ్వరరావు దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈసారి వేలంలో రూ.13 వే లు ఆదాయం సమకూరినట్లు దేవాదాయ ధర్మాదాయ పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లొడంగి లక్ష్మయ్య, పెండెం సైదులు, సోములు, శ్రీనివాసశర్మ, వెంకటరావు, చంద్రయ్య, ఆలయ అధికారి కొంకపాక మృత్యుంజయశాస్త్రి, ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి తదితరులుపాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు శుభవార్త !

**వార్త కథనాలకు ప్రభుత్వ స్పందన**

**-ఎట్టకేలకు కొలిక్కివచ్చిన నర్సింగ్ విద్యార్థుల సీట్ల భర్తీ**

**-భర్తీల నిబంధనలను సడలించిన రాష్ట్ర ప్రభుత్వం**


**-ఊపిరి పీల్చుకున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులు**

**-గ్రామీణ, ప్రాంతీయ, పేద విద్యార్థులకు ప్రభుత్వ సహకారం**

**-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి విద్యార్థుల ధన్యవాదాల వెల్లువ**

*ప్రభాతవార్త వరంగల్ :*

బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చెవులు మారుమ్రోగేలా తీపి కబురు చెప్పింది. విద్యార్థుల మొర విన్న ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వివరాలలోకి వెళితే .. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలలో 6500 మంది విద్యార్థులు కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ పరిధిలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తుతున్నారు. ఈ సంవత్సరం కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ నిబంధనలు మార్చుట వలన 2వేలు సీట్లు భర్తీ కాలేదు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ 06 నవంబర్ 2023న బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ నిబంధనలు సడలించి విద్యార్థుల సంక్షేమం కొరకు ఎంసెట్/ నీట్ పరిక్షలకు హాజరైన విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. దీని ద్వారా భర్తీ కానీ సీట్లను నింపమని ఆదేశాలు జారీ చేశారు. కానీ కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ పై మార్గదర్శకాలను పాటించలేదు. కన్వీనర్ క్యాటగిరీ వారికి ఎంసెట్ అర్హతను, మేనేజ్మెంట్ క్యాటగిరీ వారికి నీట్ అర్హత ఉన్నవారికే ప్రవేశం కల్పిస్తూ ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఆదేశాలను మార్చారు. తెలంగాణలో ఎక్కువ మంది విద్యార్థులు నర్సింగ్ కోర్స్ లో చేరేవారే. వీరు గ్రామీణ ప్రాంతం, బలహీన వర్గాలకు చెందినవారు. నీట్ అర్హత కలిగిన విద్యార్థులు అందుబాటులో లేనందున సీట్లు భర్తీ కాలేదు. తెలంగాణ విద్యార్థులు ఆరోగ్య శాఖ మంత్రిని జోక్యం చేసుకొని న్యాయం చేయాలని అభ్యర్థించగా వారు నేడు పై ఆదేశాలను సడలిస్తూ భర్తీ కానీ బీఎస్సీ నర్సింగ్ సీట్లను కన్వీనర్ క్యాటగిరీ/మేనేజ్మెంట్ క్యాటగిరీ సీట్ల ప్రవేశంకు ఒకే రకమైన విధానమును కల్పిస్తూ, ఎసెంట్/నీట్ పరీక్షను రాసిన వారికి, అదేవిధంగా పూర్వపు విధానం ప్రకారం ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశ అర్హత కల్పిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రార్ కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ నిబంధనల ప్రకారం బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలు చేయాలని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజా నర్సింహా చొరవతో పేద విద్యార్థుల మీద దయ హృదయం వలన ఈ ఆదేశాలను ప్రభుత్వం జారీ చేయడం హర్షించదగ్గ అంశం. ఈ చర్య వలన రాష్ట్రంలోని పేద, గ్రామీణ, బలహీన వర్గ ప్రాంతీయ దాదాపు 2వేల మంది విద్యార్థులకు న్యాయం జరిగిందని, ఒక విద్య సంవత్సరం కోల్పోకుండా కాపాడబడిందని తెలియజేస్తూ ఆరోగ్యశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.


GOVERNMENT OF TELANGANA
HEALTH MEDICAL & FAMILY WELFARE (C1) DEPARTMENT

Therefore she is requested to take necessary action accordingly.

Dr.CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

Registrar, KNRUHS, Warangal
to Hon'ble Minister (HM&FW)
to Secretary (HM&FW)

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

# సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం

**ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అందించిన పోరాట స్ఫూర్తితో తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గత సంవత్సరం ఫిబ్రవరి 6 న హాత్ సే హాత్ జోడో యాత్ర ఇక్కడి నుంచే ప్రారంభించామని, అమ్మవార్ల దయతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మేడారం మహా జాతరలో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు. మేడారం మహా జాతరలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేష్‌లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పత్రిక



సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించామని, మన రాష్ట్రంలో వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని కోరుకున్నామని తెలిపారు. మేడారం ప్రాంతం తనకు ముందు నుంచి వ్యక్తిగతంగా తనకు చాలా దగ్గరగా అనుబంధం ఉన్న ప్రాంతమని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో అనేక కార్యక్రమాలను ఇక్కడి నుండే ప్రారంభించామని, గత సంవత్సరం ఫిబ్రవరి 6 న హాత్ సే హాత్ జోడో యాత్ర ఇక్కడి ప్రారంభించామని, అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. పాలకుల ఆదిపత్యానికి వ్యతిరేకంగా పేదల పక్షంగా తల్లి కూతుర్లు సమ్మక్క సారలమ్మ వీరోచిత పోరాటం చేశారని, అదేవిధంగా గత పది సంవత్సరాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచడం జరిగిందని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేడారం మహా జాతర నిర్వహణకు 110 కోట్ల నిధులను ప్రత్యేకంగా మంజూరు చేసి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. దక్షిణాయ కుంభమేళాగా పేరు పొంది కోటి 50 లక్షలకు పైగా భక్తులు వచ్చే మేడారం మహా జాతరకు జాతీయ పండుగగా గుర్తించాలని, ఈ జాతరకు ప్రధానమంత్రి సైతం పాల్గొనాలని, ఆ దిశగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృషి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆడ



బిడ్డలకు ప్రయాణ ఖర్చులు ఉండకుండా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటి వరకు దాదాపు 18 కోట్ల జీరో టికెట్స్ మహిళలకు అందించామని అన్నారు. మేడారం మహా జాతర కోసం 6 వేల బస్సులు ప్రత్యేకంగా వేయడం జరిగిందని, ఇందులో సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచామని అన్నారు. ప్రభుత్వ పాలన చేపట్టిన 60 రోజుల వ్యవధిలో 25 వేల మంది యువతకు నియామక పత్రాలు అందజేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారికి ప్రైవేటు సెక్టార్లో మంచి ఉపాధి అవకాశాలు లభించే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 65 ఐటిఐ లను రెండు వేల కోట్ల ఖర్చుతో నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు. నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించలేక పోయినప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను వింటుందని, వాటిని పరిష్కరిస్తుందనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించామని, ప్రజల ఎజెండా యే మా ఎజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఫిబ్రవరి 27న మరో రెండు గ్యారంటీల అమలు చేస్తామని. ప్రియాంక గాంధీ చేతుల మీదుగా పేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల గృహ వినియోగానికి ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. మేడారం జాతర తర్వాత ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంత్రులచే కమిటీ ఏర్పాటు చేస్తామని, ఇక్కడ ఉన్న ఆదివాసీ గిరిజనులతో సంప్రదించి వారి సంప్రదాయాల ప్రకారం శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మురళి నాయక్, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, జాతర ప్రత్యేక అధికారులు శరత్, ఆర్వి కర్ణన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్, ఎస్పీ శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతల దర్శనానికి వెళ్లిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

*పాలకుర్తి, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజక వర్గం మహాజతర సందర్భంగా మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకునేందుకు పాలకర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తరలివెళ్లారు. ఈసందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝూన్సీ రెడ్డితో కలిసి మార్గ మధ్యంలోని గట్టమ్మ దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఏం కొనేటట్టు లేదు..!

**జాతరలో అన్నీ పిరమే**

**అన్నింటిపై డబుల్ రేట్ వసూలు**

**మేడారంలో కల్తీ జోరు**

**భక్తులకు చుక్కలు చూపిస్తున్న వ్యాపారస్తులు**

**జాతరలో వారు చెప్పిందే రేటు..ఇచ్చిందే సరుకు**

**పట్టించుకోని అధికారులు**

*వరంగల్, ప్రభాతవార్త :*



తెలంగాణ కుంభమేళ మేడారం జాతరలో ఏమీ కొనాలన్న పిరమే ఉన్నాయి. ప్రతీ వస్తువుపై డబుల్ రేట్ వసూలు చేస్తున్నారు. జాతరలో ఏమీ కొనేటట్టు లేదు.. ఏమీ తినటట్టు లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో జాతరకు వచ్చే సామాన్య భక్తుల ఖర్చు తడిసిమెపడవుతోంది. అలాగే ఎక్కువ పైసలు పెట్టినా జాతరలో దొరుకుతున్న వస్తు వులన్నీ సెకండ్ గ్రేడ్‌వే..దీంతోపాటు కల్తీ వస్తువులను విక్రయిస్తున్నారు. ఇది నియంత్రిచే అధికారులు లేకపోవడంతో వ్యాపారులు చెప్పిందే రేటు..ఇచ్చేదే సరుకుగా ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రెట్టింపు ధరలు..**

జాతరకు వచ్చే భక్తులకు నిత్యవసరాలు మొదలుకుని మొక్కులు చెల్లించేందుకు కావాల్సిన అన్ని వస్తువులు రెట్టింపు ధరకు లభిస్తున్నాయి. వాటర్ మొదలుకుని మందు బాటిల్ వరకు రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు. కొబ్బరికాయలు.. యాట కోయాలన్న భక్తుల ఖర్చు తడిసి మోపడవుతోంది. కొబ్బరికాయ ఇక్కడ రూ.50 పైనా విక్రయిస్తున్నారు. మాములుగా బయట రూ.25లకు లభిస్తుంది. చికెన్ ధర కూడా ఇక్కడ కొండెక్కుతుంది. లీటర్ వాటర్ బాటిల్ రూ.35, బెల్లం(బంగారం) కేజీకి రూ.100, పాలప్యాకెట్ రూ.50, బాయిలర్ కోడి (లైవ్) కేజీకి రూ.200, నాటుకోడి రూ.600, ఇక మేకల ధరలైతే చుక్కలు కనిపిస్తున్నాయి. ఇలా జాతరలో ఏది చేసిన ధరలు అకాశనంటుతున్నాయి.

**కల్తీ ఫుల్..**

మేడారంలో చాలా షాపులో కల్తీ వస్తువులు అమ్ముతున్నారు. తినుబండారలలో విచ్చలవిడిగా నాణ్యత లేని నూనె, మసాలు వాడుతూ భక్తుల ఆరోగ్యలతో చలగాటమాడుతున్నారు. దీంతో పాటు జాతరలో వందల కొద్ది బెల్ట్ షాపులో వెలిశాయి. ఇందులో మద్యం డబుల్ రేటు విక్రయించడమే కాకుండా కల్తీ మందును విక్రయిస్తున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తల్లుల సన్నిధిలో సేవలందిస్తున్న డైరెక్టర్లు

*ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :*

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్లు సేవలందిస్తున్నారు. మేడారం జాతర సందర్భంగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ట్రస్టుబోర్డు చైర్మన్‌గా అరెం లచ్చు పటేల్ ను నియమించగా డైరెక్టర్లుగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన మిల్కురి ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో 11 మందిని నియమించారు. జాతర ప్రారంభం నుండి ట్రస్టుబోర్డు డైరెక్టర్లు తల్లుల సన్నిధిలో భక్తులకు సేవలందిస్తున్నారు.